# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 14 సంచిక : 339 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 28-11-2025 పేజీలు : 12 వెల రూ.3/




## యువత వల్లే స్టార్టప్ విప్లవం

● ప్రపంచానికే ఆదర్శం మన యువత ● దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు ● మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ● ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, 27 :** భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మ విశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

- భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
- ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
- రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష



**హైదరాబాద్,నవంబర్ 27:** పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను మిగతా2లో...

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

సింగిల్ బెంచ్

ఉత్తర్వులు కొట్టివేత

ఉత్తర్వులను సస్పెండ్

చేసిన సీజే ధర్మాసనం

తదుపరి విచారణను

6 వారాలకు వాయిదా




## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం
- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,నవంబర్ 27:** రాజకీ యాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ మిగతా2లో...



## ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

- కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,27 :** దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రా నికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ మిగతా2లో...

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?




- 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు - పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం
- నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి - డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

## ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికల నిర్వహణ

- పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం
- పోలీస్ అధికారులతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్




## పార్లమెంట్ సమావేశాలపై టిడిపి వ్యూహం

పార్టీ ముఖ్యులతో సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, నవంబర్ 27 :** పార్లమెంట్ శీతా కాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావే శమైంది. గురువారం రాజధాని అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి మిగతా2లో...




## మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ!

మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు

**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. గురువారం నుంచి ఈ నెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామపత్రాలను దాఖలు మిగతా2లో...

## కుంభకోణానికి ఆస్కారమే లేదు

- ఇండస్ట్రియల్ పాలసీపై దుష్ప్రచారం
- పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, 27 :** ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

## బతుకమ్మకుంట వ్యవహారం

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం




**హైదరాబాద్, 27 :** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగ నాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ మిగతా2లో...

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)

సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

**హైదరాబాద్, నవంబర్ 27 :** 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం జారీ చేసింది. 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును పిటిషనర్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది.గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. 2019 అక్టోబర్ 24న చేపట్టిన గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ బీమపాక ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ 2 జవాబు పత్రాల్లో వైట్ నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ చేసిన పార్ట్ బీ పత్రాలను మూల్యాంకనం చేయడం చెల్లదని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ వాటిని పక్కన పెట్టకుండా మూల్యాంకనం చేయడం చెల్లదని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా చేసిన మూల్యాంకనం ఆధారంగా చేపట్టిన నియామకాలు చెల్లవని రద్దు చేస్తూ మరోసారి మూల్యాంకనం చేసి అర్హుల జాబితాను విడుదల చేయాలని జస్టిస్ నగేశ్ బీమపాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా 8 వారాల్లో ముగియాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ అప్పీలు దాఖలు చేశారు.కాగా ఈ అప్పీలు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సరిగ్గా లేవని దీనివల్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని వాదించారు. డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నీ పరిగణలోకి తీసుకొని టీజీపీఎస్సీ నియామక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2019లో ఎంపికైన అభ్యర్థులు ఇప్పుడు వివిధ హోదాల్లో ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల వల్ల వాళ్లందరికీ నష్టం జరుగుతుందన్నారు. అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేశారు. 2016లో మరికొన్ని పోస్టులు కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ కేటగిరీల కింద మొత్తం 1,032 పోస్టులకు 2016 నవంబరులో పరీక్షలు నిర్వహించారు. కొంత మంది అభ్యర్థులు వైట్‌నర్ ఉపయోగించారని మరికొంత డబుల్ బబ్లింగ్ చేశారని 2017లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. సాంకేతిక కమిటీ హైకోర్టుకు కొన్ని సూచనలు సమర్పించింది. దాని ప్రకారం ఓఎంఆర్ షీట్ లోని పార్ట్ ఏ లో వ్యక్తిగత వివరాలు, బుక్ లెట్ నెంబరుకు సంబంధించి చెరిపివేతలున్నా సమస్య కాదని తెలిపింది.పార్ట్ బీలో 150 ప్రశ్నల విషయంలో వైట్‌నర్ వాడినట్లు గుర్తిస్తే ఆ జవాబులను పరిగణలోకి తీసుకోవద్దని సాంకేతిక కమిటీ సూచించింది. దీని ఆధారంగా మూల్యాంకనం చేసి 2019 అక్టోబరులో అర్హుల జాబితా ప్రకటించి నియామక పత్రాలిచ్చారు. ట్యాంపరింగ్ జరిగినా మూల్యాంకనం చేసి అర్హులను ఎంపిక చేశారంటూ మళ్లీ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ బీమపాక నియామకాలు రద్దు చేస్తూ ఈనెల 17వ తేదీన తీర్పు వెలువరించారు.

# సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

**హైదరాబాద్,నవంబర్ 27**

సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

# ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికల నిర్వహణ



**హైదరాబాద్, నవంబర్ 27** రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు

# కుంభకోణానికి ఆస్కారమే లేదు

(మొదటి పేజీ తరువాయి)

లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

# మావి పండగ చీరలు...రేవంత్ వన్నీ ఓట్ల చీరలు: మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శలు

**సిద్దిపేట, నవంబర్ 27** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పేరుతో బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీమంత్రి హరీశ్‌రావు మరోమారు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17 శాతమే ఇచ్చారన్నారు. కేసీఆర్.. పండుగ కోసం చీరలిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే చీరలు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి ఎంతసేపూ ఓట్ల రాజకీయమే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల మీద శ్రద్ధ లేదన్నారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తిని స్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువ త ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌ల లో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టు కొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించ పరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది.

# పార్లమెంట్ సమావేశాలపై టిడిపి వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిన ప్రయోజనాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. దీంతో ఏపీలో అభివృద్ధికి కేంద్రం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి డిసెంబర్ 19వ తేదీతో ముగుస్తాయి. 2014లో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆయన అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఇది అత్యంత తక్కువ కాలం. అంటే కేవలం 19 రోజులు మాత్రమే ఈ సమావేశాలు జరగనున్నాయి.

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడు లకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# బతుకమ్మకుంట వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగ నాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 30న నామినేషన్లను పరిశీలిస్తారు. అదే రోజు సాయంత్రం బరిలో నిలిచిన అభ్యర్థు లతో కూడిన తుది జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.తొలిదశలో 4,236 గ్రామాలకు ఎన్నికలు జరుగనుండగా.. 37,450 వార్డుల్లో పోలింగ్ డిసెంబర్ 3న పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు. డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు మధ్యాహ్నం ఓట్లు లెక్కించి వార్డు సభ్యులు, సర్పంచ్ ఫలితాలను వెల్లడించనున్నారు. అదే సమయంలో తొలి విడతలో ఎన్నికలు జరిగే 189 మండలాల్లోని 4,236 గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాల్లో సందడి నెలకొన్నది.

# వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో 'మార్గశిర శుక్ల షష్ఠి' (సుబ్రహ్మణ్య షష్ఠి) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి కే.ఈ. ప్రభాకర్ వారి సతీమణి ఇందిరమ్మ , ప్రముఖ సి.ఏ. (%జ.ూ%) రమేష్ వర్మ, పద్మలత దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కృపకు పాత్రులయ్యారు.

# "డిసెంబర్ 5న జరగనున్న మెగా పిటియంకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తల్లిదండ్రులు మరియు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానం"

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

డిసెంబర్ 5న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటియం)ను నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై పిల్లల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా చర్చించాలని ఆమె సూచించారు. గురువారం, కలెక్టర్ చాంబర్ నుంచి ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో మెగా పిటియం ఏర్పాట్లపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కొనసాగుతుందని, ఇందులో విద్యార్థుల అకడమిక్ ప్రదర్శన, చదువులో ఎలా ఉన్నారు, ఇతర కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారు. అభివృద్ధి ఎలా ఉంది అనే విషయాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడుతారన్నారు. సమావేశం అనంతరం హెచ్‌పిసి (%ఎశీశ్రీఅఏఅఎ ౖాతీశీస్త్రతీవంం ఝుతీఃఁ%) ను విద్యార్థులకు అందజేస్తారని, తద్వారా పిల్లల స్థితిని తల్లిదండ్రులు స్పష్టంగా తెలుసుకునే అవకాశముంటుందని వివరించారు. మధ్యాహ్నం 12.45 గంటల నుంచి తల్లిదండ్రులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు, పరీక్ష ఫలితాలు, దినచర్యా పురోగతి తదితర వివరాలను సమయానుకూలంగా తెలుసుకోవడానికి ప్రభుత్వం అందించిన లీప్ యాప్ (Learning Excellence in Andhra Pradesh) ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే, ఎఫ్.ఎల్.ఎన్. (Functional Literacy & Numeracy) పరిధిలో విద్యార్థులు చదువుతున్న తం ˇగతికి తగ్గ పఠన-లేఖన నైపుణ్యాలు ఉన్నాయా లేవా అన్న



విష యంపై కూడా ఉపాధ్యా యు లు తల్లిదండ్రులతో చర్చి స్తారని తెలిపారు.10వ తరగˇతి విద్యార్థుల సిలబస్ డిసెం బర్ 5 నాటికి పూర్తి కాబోతోందని, అక్కడి నుంచి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా వారికి పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ అందించనున్నట్లు స్పష్టం చేశారు. పాఠశాలలకు ప్రభుత్వం అందించిన మౌలిక వసతులు, క్రీడా సామగ్రి, లర్నింగ్ కిట్లు, అలాగే విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను కూడా పిటియం సందర్భంగా తల్లిదండ్రులకు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాన్ని సమీక్షించనున్నారని, ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో హాజరుకానున్నారని తెలిపారు. తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అందరూ ఈ మెగా పిటియంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరి గుడిసె దగ్ధం

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్ప రవి



**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

కూలిపని చేసుకునే పెద్దక్క ఇల్లు ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. కూలి డబ్బులు, నగలు నిత్యవసర సరుకులు, గృహపకరణాలు, మంటల్లో కాలిపోయాయని కట్టుబట్టలతో రోడ్డుపై పడ్డామని బాధితురాలు పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న నంద్యాల మాజీ శాసనసభ్యులు నిన్నటి రోజున బాధితులను కలిసి పరామర్శించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిరాశ్రయులైన కుటుంబానికి తన వంతు సహాయంగా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అలాగే శిల్పా సూపర్ మార్కెట్ ద్వారా నిత్యావసర సరుకులు అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి అండగా ఉండాలని కోరారు శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు విజయేశ్వర్ రెడ్డి,జయ ప్రకాష్ రెడ్డి (జేపీ), మాజీ కౌన్సిలర్లు జాకీర్, కిరణ్, అనిల్ అమృతరాజ్, సోహెల్ రాణా, వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగర పరిశుభ్రత-భద్రత అందరి బాధ్యత

- నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి
- ఖాళీ స్థలాల స్వచ్ఛంద శుభ్రత తప్పనిసరి
- రహదారుల్లో పశువులు వదిలితే చర్యలు
- ఆహారం బహిరంగంలో పారవేతపై కఠిన నిషేధం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



నగర పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, రహదారి భద్రత పట్ల ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర అందాన్ని కాపాడుకోవడం, ప్రజారోగ్యాన్ని సంరక్షించడం కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. నగరంలోని అపరిశుభ్రంగా పెరిగిన పిచ్చి మొక్కలతో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు వెంటనే శుభ్రం చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. అలాగే రహదారులపై పశువులను వదిలితే వాటిని గోశాలకు తరలించి, ఒక వారంలో జరిమానా చెల్లించకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్, తదితర సంస్థల నిర్వాహకులు మిగిలిన ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో పారవేయరాదని హెచ్చరించారు. ఇది నగరంలో కుక్కల బెడద పెరగడానికి ప్రధాన కారణమవుతుంది తెలిపారు. మిగిలిన ఆహారాన్ని కేవలం మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు సమస్యలను నివారించి, స్వచ్ఛమైన నగర నిర్మాణంలో సహకరించాలని కమిషనర్ కోరారు.

# పబ్బతి వేణు బహిరంగ చర్చకు సిద్ధమా

## దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన కమ్యూనిస్టులపై ఆరోపణలు తగునా. ఆర్యవైశ్యులు కమ్యూనిస్టులకు ఆత్మీయులు




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తాళ్లపల్లి వీరయ్య కుటుంబ సభ్యులకు చెందిన ఆస్తులను ఫోర్జరీ సంతకాలతో ఆక్రమించి చట్టాన్ని అతిక్రమిస్తూ అపార్ట్మెంట్ లను నిర్మిస్తున్న పబ్బతి వేణు అక్రమాలను సాక్షాధారాలతో నిరూపిస్తామని సిపిఐ నాయకులపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమా ': ఆర్యవైశ్యులు కమ్యూనిస్టులకు ఆత్మీయులు అని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పబ్బతి వేణుకు సవాల్ విసిరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్ సుంకయ్య, ఎన్నా భార్గవ్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి లక్ష్మీదేవి, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్ సుశీలమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన వారు కమ్యూనిస్టులని జిల్లా కేంద్రంలోబిల్డర్ పబ్బతి వేణు తన అవినీతిని అడ్డాగా ఏర్పరచుకొని స్వాతంత్ర సమరయోధుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అయిన తాళ్లపల్లె వీరయ్య 2019 సంవత్సరంలో మరణించారని, ఆయనకు చెందిన ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో ఫేక్ దస్తావేజులు సృష్టించి కోర్టులో కేసు నడుస్తున్నా, స్టేటస్ కో ఉన్నా ఆస్తిని మున్సిపల్ అధికారులతో, కుడా అధికారులతో అప్రూవల్ చేయించుకొని రిజిస్టర్లు చేసుకోవడం జరిగిందని తెలిపారు . తాళ్లపల్లి వీరయ్య వారసులు సీపీఐ పార్టీ కార్యాలయానికి వచ్చి ఆశ్రయించినందువల్ల తమ ఆస్తులు కబ్జాకు గురయ్యాయని తమతో విన్నవించుకున్నారని, ఈ విషయం మీద పబ్బతి వేణును ప్రశ్నిస్తే నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేసే కమ్యూనిస్టులను కల్తీ కమ్యూనిస్టులని మాట్లాడుతూ తన అవినీతిని ఎక్కడ బయట పెడతారో అని ఆయనకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీలో కనీసం చిరుద్యోగి కూడా కాని వ్యక్తి మున్సిపల్ కార్యాలయాన్ని తన అడ్డాగా మార్చుకొని అందిన కాడికి దోచుకుంటున్నారని అన్నారు. పబ్బతి వేణు, వల్ల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోలేదా అని ప్రశ్నించారు. నీ అవినీతికి కొందరు మున్సిపల్ ఉద్యోగుల ఉద్యోగాలు కోల్పోయారని నంద్యాలలో మచ్చలేని వ్యక్తిగా ఉన్నన్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇలాంటి వ్యక్తులను పక్కన పెట్టుకుంటే అవినీతి మరకలు వారికి కూడా అంటుతాయని, ఇలాంటి వారిని తమరు పక్కన పెట్టాలన్నారు. పబ్బతి వేణు మీద కబ్జా ఆరోపణలు ఏవైనా ఉంటే సీపీఐ ఆఫీస్ దగ్గరికి వస్తే బాధితుల పక్షాన పోరాడుతామన్నారు. పబ్బతి వేణు చేసిన అసత్య ఆరోపణలకు సిపిఐ పార్టీ నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తామే సిబిసిఐడి, దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ దళిత పీడిత, అణగారిన మైనారిటీ వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు.

# కొత్తగా ఏర్పడ్డ మండలంలోకి మా 5 గ్రామాలను కలపవద్దు

## నారాయణపురం, చాగి,డనాపురం, నాగనాతనహళ్లి, బసాపురం, మదిరే గ్రామాల ప్రజలు వ్యతిరేక నిరసన

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 27**

నూతన పెద్ద హరివాణం మండల విస్తరణపై నారాయణపురం, ధనాపురం, బసాపురం, మదిరి, చాగి, నాగనాథనహళ్లి గ్రామాల నాయకుల తీవ్ర వ్యతిరేకం నూతనంగా ఏర్పడనున్న పెద్ద హరివాణం మండలంలోకి నారాయణపురం, ధనాపురం, బసాపురం, మదిరి, చాగి, నాగనాథనహళ్లి గ్రామాలను చేర్చే ప్రతిపాదనపై ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ గ్రామాల నుండి పెద్ద హరివాణం మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల నుంచి 35 కిలోమీటర్ల వరకు దూరం ఉండటంతో గ్రామస్తులకు ప్రభుత్వ సేవలు, పరిపాలనా కార్యక్రమాలకు చేరుకోవడం చాలా కష్ట సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.గ్రామాల నాయకులు మీడియా ద్వారా మాట్లాడుతూ నారాయణపురం, ధనాపురం, బసాపురం, మదిరి, చాగి, నాగనాథనహళ్లి గ్రామాలను పెద్ద హరివాణం మండలంలో కలపకూడదు దూరం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు. కాబట్టి ఈ ప్రతిపాదనను వెంటనే నిలిపివేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చైర్మన్ బసాపురం రామస్వామి, పరశురాం, నాగనాథనహళ్లి సుబ్బారెడ్డి, రామకృష్ణ,చాగి రాము, గులెప్ప, ధనాపురం షేక్షావలి, నారాయణపురం కారుమంచి మదిరె గోవిందు గ్రామల ప్రజలు పాల్గొన్నారు.టిడిపి నాయకులు తెలిపారు త్వరలో అన్ని గ్రామాల సర్పంచులతో సమావేశమై ప్రత్యేక తీర్మానం తీసుకుని, ప్రభుత్వానికి అర్జీ రూపంలో సమర్పిస్తాం ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించే తీర్మానం వచ్చే వరకు మా పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు.



# బీపీఎస్-ఎల్ఆర్‌యస్ అమలు వేగవంతం చేయాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**-అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సూచనలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

బిల్డింగ్ పీనలైజేషన్ పథకం (బీపీఎస్), లేఅవుట్ రెగ్యుల రైజేషన్ పథకం (ఎల్ఆర్‌యస్) అమలు కర్నూలు నగరంలో వేగవంతంగా జరగాలని, ఈ రెండు పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు సంజీవ్ కుమార్ సూచించారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని క్రెడాయ్ కార్యాలయ సమావేశ భవనంలో కమిషనర్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులతో కలిసి బిల్డర్లు, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకునేందుకు అధికార సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సూచించారు. సంబంధితులకి నోటీసులు జారీ చేసి బీపీఎస్, ఎల్ఆర్‌యస్ పథకాల ద్వారా తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు. వచ్చే జనవరి 23 వరకు ఎల్ఆర్‌యస్, మార్చి 11 వరకు బీపీఎస్




గడువు కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా సూచించారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాలకు నిర్మాణ విస్తీర్ణం, స్థల యోజన, భద్రత హామీ పత్రం, రహదారి విస్తరణ సమ్మతి పత్రం, అర్హత కలిగిన నిర్మాణ ఇంజినీర్ అందించే స్థిరత్వ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద యాజమా న్యభూములు, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు, తీరప్రాంత నియంత్రణ మండలి నియమాలకు విరుద్ధంగా ఉండే నిర్మాణాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల విషయంలో తక్షణమే నోటీసులు జారీ చేసి, క్రమబద్ధీకరణకు ప్రజలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పథకాల ద్వారా క్రమబద్ధీకరణ చేయనివారిపై చట్టపరమైన చర్యల్లో ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఎల్ఆర్‌యస్ పథకానికి ఇప్పటివరకు రెండు విడతల్లో మొత్తం 1,988 దరఖాస్తులు అందాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు మాట్లాడుతూ.. 120 రోజుల్లోగా www.bps.ap.gov.in ద్వారా లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్ల (ఎల్‌టీపీ) దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. 1986 జనవరి 1 నుంచీ 2025 ఆగస్టు 31 వరకు నిర్మించబడిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుందని చెప్పారు. 60 గజాలలోపు (జీ౦1) నివాస గృహాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలపై పీనలైజేషన్ రుసుముల్లో 25% రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50% రాయితీ వర్తిస్తుందని వివరించారు. దరఖాస్తు కోసం యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫొటోలు, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాల డ్రాయింగ్లు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. బిల్ట్‌అప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం కూడా తప్పనిసరని తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, జిల్లా పట్టణ నిర్మాణ అధికారి శశిలత, కుడా సహాయ ప్రణాళికాధికారి హయాత్ మొద్దిన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, క్రెడాయ్ నిర్వాహక సభ్యులు, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత సమాజమే లక్ష్యం : కేంద్ర బృందం

**జిల్లాలో సర్వే పరిశీలన - వైద్య సిబ్బందికి కీలక సూచనలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ వి.శాంతారాం అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ భాస్కర్‌తో ఆయన ఛాంబర్‌లో కేంద్ర బృందం సమావేశమైంది. జిల్లాలో కుష్టు వ్యాధి సర్వే జరుగుతున్న తీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ వి.శాంతారాం మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది గృహ సందర్శనలకు వెళ్ళినప్పుడు ప్రజల శరీరాలపై స్పర్శ లేని మచ్చల గురించి ఆరా తీయాలన్నారు. నిబంధనల ప్రకారం వివరాలు సేకరించి, అనుమానిత కేసులుంటే వైద్యాధికారులచే నిర్ధారణ చేయించి వెంటనే చికిత్స అందించాలని సూచించారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే వ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష లేకుండా చూడాలని, వారికి ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా సర్వేకు సహకరించి, వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ రీతితివారీ, డాక్టర్ మాన్సి, రాష్ట్ర స్థాయి అధికారి డాక్టర్ దేవసాగర్, కన్సల్టెంట్ సత్యవతి, న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, డీపీఎంఓ సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమంగా తొలగించిన అంగనవాడి వర్కరు,ఆయాను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ సిఐటియు ఆధ్వర్యంలో మహాధర్నా**




**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 27**

ఈరోజు స్థానిక ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆదోని ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్లు మహాధర్నా కార్యక్రమం చేయడం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటమ్మ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు, పిఎస్ గోపాల్, తిప్పన్న,రామాంజనేయులు లక్ష్మన్న, వెంకటేష్, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి సరోజ వీరు మాట్లాడుతూ పది రోజుల కిందట వాతావరణం కాలుష్యం వల్ల అంగన్వాడి సెంటర్లో పిల్లలు అయితే అంగన్వాడి వర్కర్ ఆయా ది బాధ్యతని విధుల నుంచి తొలగించడం చాలా దారుణమని అన్నారు. రాజకీయ ఒత్తిడితో పై అధికారులు వర్కర్ల, ఆయాలను తొలగించి వీరి కుటుంబాలు రోడ్డున పడే విధంగా చేయడం చాలా దుర్మార్గమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల ద్వారానే సెలెక్షన్ కమిటీ విధుల్లోకి ఎంపికైన వారిని రాజకీయాలు సిడిపిఓ సీనియర్ అసిస్టెంట్ పైన పై అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలని మీరు ఇంకా చాలామందికి పర్మిషన్ చేసే విధంగా ప్లాన్ చేసే చేస్తున్నారని కావున వెంటనే పై అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# గోవిందిన్నే కొత్త పల్లెగ్రామాలలో రైతన్న మీకోసం

**దొర్నిపాడు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్**



రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా దొర్ని పాడు మండ లం లోని గుండు పాపల,w.గోవిందిన్నె w. కొత్తపల్లె గ్రామాలలో గురువారం కోయిల కుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు N. సుధాకర్ దొర్నిపాడుమండల వ్యవసాయ అధికారి V.ప్రమీలపాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతులకు సాగు లో కొత్త వంగడాలను, మెళకువలు తెలియజేశారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనల మేరకు మాత్రమే ఎరువులు వాడాలని తెలియజేశారు.కార్యక్రమం లో ఆ యా గ్రామాల రైతన్న మీకోసం టీమ్ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కొడుకు ఆదరించడం లేదని తండ్రి ఆత్మహత్య



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 27 :** జన్మనిచ్చిన కన్న తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టలేని దౌర్భాగ్యం పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. ఉన్నది ఒకటే కొడుకు అయినా అవసాన దశలో ఆదరిస్తాడని అనుకున్న ఆ తల్లిదండ్రులకు నిరాశే ఎదురయింది. చీటికిమాటికి వేధింపులకు గురి కావడంతో తాళలేక ఓ అభాగ్యపు తండ్రి చెట్టుకు ఉరివేసుకొని మరణించిన సంఘటన బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈర్నపాడు గ్రామానికి చెందిన బద్రి సుబ్బరాయుడు అతని భార్య బాలవీరమ్మలకు గ్రామంలోని స్వార్జితమైన పొలం ఉందని తెలుస్తోంది. గత కొద్దికాలం నుండి దంపతులిరువురు వేరేగా కాపురం ఉంటున్నారని తెలుస్తోంది. ఉన్న ఒక్క కొడుకు తమ ఆలనా పాలన గురించి పట్టించుకోవడం లేని కారణంగా వేరేగా బ్రతుకు జీవనాన్ని వెలబుచ్చుతున్నారని తెలుస్తోంది. అయినప్పటికీ తమ కొడుకు తమను పట్టించుకోవడంలేదని కొద్ది రోజుల క్రితమే దంపతులు ఇరువురు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్కు వచ్చి తమ గోడును వెళ్లగొచ్చుకున్నారు. ఈ మేరకు బండి ఆత్మకూరు ఏఎస్ఐ భాష ఈనెల 24వ తేదీన ఈర్నపాడు గ్రామానికి వెళ్లి సుబ్బరాయుడు కొడుకు కోడలు కు కౌన్సెలింగ్ ఇచ్చారని తెలుస్తోంది. అయినప్పటికీ బద్రి సుబ్బరాయుడు (82) ఉన్నఫలంగా పొలంలో చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందడం ఆశ్చర్యం గొ లుపుతూ ఉంది. కొడుకు కోడలు వృద్ధులను ఆదరించకపోవడం వల్లే సుబ్బరాయుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పలువురు భావిస్తున్నారు. వయోభారంతో అనారోగ్య కారణాలవల్ల సుబ్బరాయుడు ఆత్మహత్య చేసుకుని ఉంటాడని మరో కథనం కూడా వినవస్తూ ఉంది సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు ఈర్నపాడు గ్రామానికి చేరుకున్నారు సుబ్బరాయుడు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


# జిసి పాలెం లో నూతన స్తంభాల ఏర్పాటు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 27:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో కొత్తగా విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రామంలో గతంలో పాత స్తంభాలు శిథిలం కావడంతో వాటి స్థానంలో ఆర్డీఎస్ పథకం కింద కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో నూతన స్తంభాలకు విద్యుత్ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేందుకు 25 వేల రూపాయల ఖర్చు చేసి లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు గాలి చెన్నయ్యపాలెం గ్రామం ఉప సర్పంచ్ లింగారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తూ ఉండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో పారదర్శకమైన, సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు

**చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**పల్లె వెలుగు నంద్యాల**

జిల్లాలో స్పష్టమైన, సక్రమమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి సమగ్ర చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌కు వివరించారు. విజయవాడలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్ మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్%-%2026 సంబంధిత సన్నాహక పనులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిగింది. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తో పాటు డీఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏ దరఖాస్తులూ పెండింగ్‌లో లేవని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల రేషనలైజేషన్ ప్రతిపాదనలను ఇప్పటికే పంపించినట్లు, వాటికి సంబంధించిన బిఎల్ఓ వివరాలన్నీ సమర్పించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి బిఎల్ఓ ఖాళీలూ లేవని, ఎన్నికల ఖర్చుల నివేదికను కూడా సీఈఓ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల పనితీరు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు. రేషనలైజేషన్ అనంతరం ఏర్పాటైన కొత్త పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బిఎల్ఓల జాబితాను కూడా పబ్లిష్ చేసినట్లు తెలిపారు. తద్వారా, ఖచ్చితమైన ఓటర్ల జాబితా, పారదర్శకతను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో స్వచ్ఛమైన, తప్పులులేని ఓటర్ జాబితా రూపొందించడానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా సిమిలర్ ఫోటోలు, మరో ప్రాంతానికి మారినవారి పేర్లు, మరణించిన వారి పేర్లు, ఒకే ఇంటి నంబర్‌పై అధిక సంఖ్యలో ఓట్లు, ఒకే వ్యక్తి పేరుతో అధిక ఓట్లు వంటి లోపాలను పూర్తిగా తొలగించాల్సిందిగా ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఈ సందర్భంగా సీఈఓ కూలంకుషంగా చర్చించారు.

# రైతన్న మీకోసం – మన మంచి ప్రభుత్వం కార్యక్రమం

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు

## రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప



**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 27**

ఈరోజు ఆదోని నియోజకవర్గం లో సంతెకుడ్లూరు గ్రామం కి మాజీ శాసనసభ్యులు ఆదోని టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, ఆధ్వర్యంలో రైతన్న మీకోసం – మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతులకు రావాల్సిన సబ్సిడీలు, అన్నిటినీ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జై శంకర్, రంగస్వామి నాయుడు, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ, రంగన్న, బసవరాజు, అయ్యన్న, వీరేష్, గిడ్డయ్య, రాము, శ్రీరాములు, నాగరాజు, సయ్యద్, సిద్ధ, గోవిందప్ప, ఎల్లప్ప, మల్లికార్జున, సోమన్న, కేశప్ప, వీరేష్, పీరా, ఎల్లప్ప, ఈరన్న, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పార్నపల్లి లో హౌసింగ్ పిడి శ్రీహరి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 27 :** నంద్యాల జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి గురువారం మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వేను ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి పరిశీలించారు. జిల్లాలో 28,842 మంది లబ్ధిదారులు నూతన గృహాల ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకున్నారని పిడి తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలో 635 మంది లబ్ధిదారులకు గాను 482 మంది లబ్ధిదారులకు సంబంధించి సర్వే పూర్తి అయింది అని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఒకటి పాయింట్ 25 లక్షలు ఎంజిఎన్ఆర్జిఎస్ కింద 39,000 మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు 2026 మార్చి లోగా పూర్తి చేయాలని లేకపోతే నిధులను పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు చెన్నయ్య గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజకవర్గం మండల స్థాయి గ్రామ కమిటీల ఏర్పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు

**పోరుమామిళ్ల నవంబర్ 27 (పల్లె వెలుగు )**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారు. ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సుధా గారు. రాష్ట్ర ఆర్గనైజేష ను సెక్రెటరీ. వజ్ర భాస్కర్ రెడ్డి గారు. మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు బద్వేల్ నియోజకవర్గం పరిశీలకుడు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి గారు . రాష్ట్ర విద్యార్థి నాయకు. ఆదిత్య రెడ్డి గారు. పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కలసపాడు మండలం కాశీనాయన మండలం బికోడూరు మండలం పోరుమామిళ్ల మండలం సంబంధించిన వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు. కార్యకర్తలు. జిల్లా మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ కమిటీల ద్వారా ఒక పంచాయతీకి 78 మంది ఎన్నిక చేసుకోవడం . వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. గత ఐదు ళ్లలో పార్టీ అధికారం లో ఉన్నప్పుడు కార్యకర్తలను నాయకులను సరిగా గుర్తింపు లేదని ఆ విషయాన్ని తెలుసుకుని. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పుడు ప్రతి కార్యకర్తకు భరోసా కలిగించే విధంగా చూస్తానని చెప్పడం జరిగింది. పార్టీకి కష్టపడి పని చేసే వారికి



ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని. గతంలో మాదిరిగా కాకుండా పార్టీ అండదండలు ఉంటాయని ఈ విషయాన్ని జగనన్న పార్టీ కార్యకర్తలకు నాయకులకు చెప్పమని భరోసా ఇచ్చారని కావున ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీకి పనిచేయాలని. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తలకు మంచి రోజులు వస్తున్నాయని వారు తెలిపారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు



**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ అవమానపరిచిన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి

**బద్వేల్ నవంబర్ 27( పల్లె వెలుగు )**

**బద్వేల్ దళిత ప్రజా సంఘ నాయకుల డిమాండ్**



భారతదేశం మొత్తం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి నివాళులర్పిస్తున్న సందర్భంగా బద్వేలు నియోజకవర్గ పోరుమామిళ్ల మండలం నర్సింగ పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఏ జయరాం రెడ్డి పాఠశాలలో భారత రాజ్యాంగం దినోత్సవం జరుపుతూ అంబేద్కర్ చిత్రపటానికి బదులు సరస్వతి దేవి బొమ్మ పెట్టి రాజ్యాంగ దినోత్సవం జరుపుట అంబేద్కర్ను అవమానపరచడమేనని దళిత ప్రజా సంఘ నాయకులు బద్వేల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటర్ మెంబర్ నారాయణ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య దళిత సీనియర్ నాయకులు బత్తలకూరి కేశవయ్య నెహ్రూ యూత్ అసోసియేషన్ జాతీయ నాయకులు నాగిపోగు నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ను అవమానపరిచే రీతిలో అంబేద్కర్ పటానికి బదులు సరస్వతి దేవి పటం పెట్టడం అనేది అగ్రకుల అహంకారం నిదర్శనమని ఇటువంటి ఉపాధ్యాయునిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు, భారతదేశ యావత్తు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లుని మొత్తము జాతి యావత్తు ఈ విషయంలో తీవ్రంగా ఖండిస్తున్నారని అంబేద్కర్ అంటే మీకు గిట్టదామని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వాలు నడుచుకుంటూ ఉంటే ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అంబేద్కర్ చిత్రపటం లేకుండా సరస్వతి దేవి పటం పెట్టి రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం అనేది సభ్యే సమాజం సిగ్గుచేటని వారన్నారు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అంబేద్కర్ను అవమానపరిచిన ఇటువంటి ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని కోరారు

# ఓంకారంలో ప్లానింగ్ జెడి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 27 :** మండే ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార్ సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని విజయవాడ ప్లానింగ్ శాఖకు చెందిన జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో సందర్శించారు. స్వామి వారికి పంచామృతాభిషేకము అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరికి దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు అర్చకులు చక్రపాణి శర్మ, మృగపాని శర్మలు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

## – జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్

**భూపాలపల్లి నవంబర్ 27 పల్లె వెలుగు ప్రతినిధి:**




జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు( నవంబర్ 1 నుండి 30 వరకు) అమలులో ఉంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలియజేశారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదు. నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించరాదు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టరాదు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్న నేపథ్యంలో, ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పావుశెట్టి సాంబయ్యను పరామర్శించిన టీఎస్ జేయు నేతలు



**భూపాలపల్లి నవంబర్ 27 పల్లె వెలుగు ప్రతినిధి:**

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జేయు) రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ తండ్రి సాంబయ్య అనారోగ్యం బారిన పడి చికిత్స పొందగా బాధిత కుటుంబాన్ని టిఎస్ జేయు యూనియన్ నాయకులు గురువారం పరామర్శించారు.పావుశెట్టి సాంబయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు.ఈ విషయం తెలుసుకున్న టీఎస్ జేయు నాయకులు గురువారం సాంబయ్యను పరామర్శించి,అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేసి ఆయనకు మనోధైర్యం కల్పించారు.పరామర్శించిన వారిలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రటరి తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ప్రధానకార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శిక కడపాక రవి, సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేష్,కనుకుల దేవేందర్,హెచ్ 143 జిల్లా నాయకులు సంగెం శేఖర్ నాని,తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజకవర్గం. మండల స్థాయి గ్రామ కమిటీల ఏర్పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు

**పోరుమామిళ్ల నవంబర్ 27 (పల్లె వెలుగు )**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారు. ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సుధా గారు. రాష్ట్ర ఆర్గనైజేష ను సెక్రెటరీ. వజ్ర భాస్కర్ రెడ్డి గారు. మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు బద్వేల్ నియోజకవర్గం పరిశీలకుడు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి గారు . రాష్ట్ర విద్యార్థి నాయకు. ఆదిత్య రెడ్డి గారు. పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కలసపాడు మండలం కాశీనాయన మండలం బికోడూరు మండలం పోరుమామిళ్ల మండలం సంబంధించిన వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు. కార్యకర్తలు. జిల్లా మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ కమిటీల ద్వారా ఒక పంచాయతీకి 78 మంది ఎన్నిక చేసుకోవడం . వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. గత ఐదు ళ్లలో పార్టీ అధికారం లో ఉన్నప్పుడు కార్యకర్తలను నాయకులను సరిగా గుర్తింపు లేదని ఆ విషయాన్ని తెలుసుకుని. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పుడు ప్రతి కార్యకర్తకు భరోసా కలిగించే విధంగా చూస్తానని చెప్పడం జరిగింది. పార్టీకి కష్టపడి పని చేసే వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని. గతంలో మాదిరిగా కాకుండా పార్టీ అండదండలు ఉంటాయని ఈ విషయాన్ని జగనన్న పార్టీ కార్యకర్తలకు నాయకులకు చెప్పమని భరోసా ఇచ్చారని కావున ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీకి పనిచేయాలని. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తలకు మంచి రోజులు వస్తున్నాయని వారు తెలిపారు.

# జి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**భూపాలపల్లి నవంబర్ 27 పల్లె వెలుగు ప్రతినిధి:**
జయశంకర్ జిల్లా భూపాలపల్లి ఘనపురం మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉల్లెగ్గిల రాజు,రాపోలు తేజ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెట్ట రవీందర్, తాళ్లపల్లి భాస్కర్ రావు, చేకూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజు గౌడ్ ప్రసన్న వివాహానికి హాజరైన జర్నలిస్ట్ నాయకులు



**భూపాలపల్లి నవంబర్ 27 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపవరం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గాజర్ల రాజు గౌడ్ -ప్రసన్న వివాహ రిసెప్షన్ వేడుకకు భూపాలపల్లి జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జేయు) రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రటరి తడుక సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధానకార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్ ,సంయుక్త కార్యదర్శిక కడపాక రవి, సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేష్, కనుకుల దేవేందర్,హెచ్ 143 జిల్లా నాయకులు సంగెం శేఖర్ నాని, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆవుల మారెమ్మ గోవర్ధనగిరి గుడికి భూమి పూజ



**ఒంటిమిట్ట పల్లి వెలుగు ప్రతినిధి:**
ఒంటిమిట్ట కోదండ రామాలయం దీటుగా ఆవుల మారెమ్మ గుడి అభివృద్ధి శ్రీశ్రీ గోవింద రామాచార్యులు ఒంటిమిట్ట మండలం కొండమాచ పల్లె గ్రామ సమీపంలో ఆవుల మారమ్మ గోవర్ధనగిరి గుడికి గురువారం శాస్త్రోత్తంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి గుడి పీఠాధిపతి శ్రీశ్రీ గోవింద రామాచార్యులు ఒంటిమిట్ట కోదండ రామాలయం అర్చకులు వీణ రాఘవాచారి మనోజ్ కుమార్ వేదమంత్రాలు మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ గోవింద రామాచార్యులు మాట్లాడుతూ ఒంటిమిట్ట రామాలయానికి దీటుగా ఆవుల మారెమ్మ గోవర్ధనగిరి అభివృద్ధి చెందుతుందన్నారు హిందువులంతా ఆవులు మారెమ్మ గుడిని సందర్శించడం ద్వారా ఆవులు మారెమ్మ గుట్ట గుడి మహా పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆవులు మారెమ్మ గుడి పెన్సిల లక్ష్మీనరసింహ గోశాల ట్రస్ట్ చైర్మన్ రేవూరి వెంకట నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దుంపల రమణారెడ్డి, అశోక్ శ్రీనివాస్ రెడ్డి, సింగర్ భగీరథ ఆలూరికిషోర్ మాజీ సర్పంచ్ శ్రీహరి తెలుగు యువత అధ్యక్షులు వెంకటరమణ వేణు ఒంటిమిట్ట చైర్మన్ పాటూరు గంగిరెడ్డి వేణు డాక్టర్ శివకుమార్ , రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్లకు రానన్న ఎమ్మెల్యే కోట్ల ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ

**బేతంచెర్ల నవంబర్ 27(పల్లెవెలుగు )**



డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహం నందు ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ కొరకు ఉదయం 10 గంటలకు రానున్నట్లు టిడిపి కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలనుకున్న బేతంచెర్ల మండల ప్రజలు ఆధార కార్డు జత చేసి ఫిర్యాదు పత్రంతో రావాలని తెలియజేశారు.

# భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసా "శక్తి యాప్"






**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
**నంద్యాల సబ్ డివిజన్**
శక్తి టీం సిబ్బందిహెడ్ కానిస్టేబుల్ డివిన్ ప్రసాద్ వెంకటేశ్వర్లు రఫీ అయిన మేము రాజశ్రీ ఏ ఎస్ పి మంద జావలి ఆల్ఫోన్స్ మేడమ్ గారి ఉత్తర్వుల మేరకు గడివేముల మండలం గడిగరేవుల గ్రామం నందు గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థినులకు శక్తి యాప్ గురించి శక్తి ఆప్ నంబర్7993485111 ను తెలిపి సైబర్ క్రైమ్ 1930 చైల్డ్ వెల్ఫేర్ 1098 బాల్యవివాహాలు ఉమెన్ వెల్ఫేర్ 181 చైన్ స్నాచింగ్ ఎమర్జెన్సీ కాల్ 112 మొదలగు వాటి గురించి వివరించి వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీం ల యొక్క పనితీరును వివరించి అమ్మాయిలు ఆపద సమయంలో శక్తి ఆప్ నంబర్ కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని చెప్పి టీచర్లకు శక్తి ఆప్ డౌన్లోడ్ చేయించి అమ్మాయిలు ఇంటికి వెళ్లిన తర్వాత తమ సెల్ ఫోన్లలో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోనవలెనని చేసుకునే విధానం తెలిపి అవేర్నెస్ ప్రోగ్రాం చేయడమైనదబుధవారం శక్తిటీమ్ సిబ్బంది యాప్పై మహిళలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు అవగాహన కల్పించాయి. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ యాప్పై ప్రయోజనాలు విద్యార్థినిలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఇంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# 4వ రోజు అన్నదాత సుఖీభవ..



**కోసిగి, నవంబర్ - 27 (పల్లెవెలుగు):** మండల పరిధి కామన దొడ్డి గ్రామంలో ఎన్.రాఘవేంద్ర రెడ్డి రైతుల సమస్యలు వినడం కాదూ, రైతుల వద్దకే ప్రభుత్వం వెళ్లే రోజులు తిరిగి వచ్చాయని ఇంచార్జ్ సందేశం స్పష్టం చేశారు. రైతు ఇంటింటికీ పర్యటించి అన్నదాతలతో నేరుగా మాట్లాడిన ఇంచార్జ్, కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సూపర్ 6 పథకాల అమలు పట్ల రైతుల్లో కనిపిస్తున్న విశ్వాసాన్ని స్వయంగా గమనించారు. గత ప్రభుత్వంలో నెలలు గడిచినా ధాన్యపు బిల్లులు జమ కాలేదు అని రైతులు చెప్పిన బాధ, ఈ రోజు అందరికీ గుర్తు. ఇదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ చేశారు. సంక్షేమం మాటల్లో కాదు %–% నోటిఫికేషన్ వచ్చిన రోజే అమలు అన్నదాత సుఖీభవలో ఇచ్చిన హామీ ప్రకారం రెండు విడతలలో ?14,000 రైతుల ఖాతాల్లో జమ. రసాయనాల బారి నుంచి రైతు కుటుంబాలను రక్షించేందుకు సేంద్రియ వ్యవసాయం %–% భూసార రక్షణ, రైతులకు పంచసూత్ర కరపత్రాల పంపిణీ ఇంచార్జ్ చేసిన కీలక వ్యాఖ్యలు "రైతును మోసం చేసే ప్రభుత్వ కాలం పూర్తయ్యింది. "అన్నదాతకు గౌరవం ఇచ్చే ప్రభుత్వం%ౌ% మన కూటమి ప్రభుత్వం. "అలసత్వం కాదు%ౌ% అంకితభావం. రైతు కోసం పరుగెత్తే ప్రభుత్వం మనది. గ్రామ ప్రజల్లో ఉత్సాహం %–% నేతల సమగ్ర పాల్గొనడం కామనదొడ్డి గ్రామం మొత్తం పసుపు కాంతులతో కళకళలాడింది. కార్యక్రమంలో కోసిగి మండలం నాయకులు ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మండల మాజీ అధ్యక్షులు జ్ఞానేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న, మాజీ జడ్పీటీసీలు తోవి రామకృష్ణ, వెంకటేష్ మరియు సాతనూరు కోసిగియ్య, హెళగుంద కోసిగియ్య, సంజీవయ్య ఈరన్న, మరియు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, రైతు సంఘాలు భారీగా పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడిని కేసీ కెనాల్ చైర్మన్ పరామర్శ



**మహానంది,పల్లె వెలుగు**
మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన బూత్ కన్వీనర్ పగిడి శివకుమార్ ద్విచక్ర వాహనంపై మహానంది నుంచి ఇంటికి వెళ్తుండగా అడవి ఏదు డీకొనడంతో ప్రమాదవశాత్తు కింద పడి గాయాలయ్యాయి. దీంతో నంద్యాల జగన్ ఆర్తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పరామర్శించారు. మనోధైర్యాన్ని ఇస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జి భాష్యం రాముడు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్**

**బేతంచెర్ల నవంబర్ 27(పల్లెవెలుగు )ప్రతినిధి :-**



: బేతంచెర్ల పట్టణ ప్రజలు పట్టణ పరిశుభ్రత కొరకు పారిశుద్ధ కార్మికులకు సహకారం అందించాలని నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పొడి చెత్త, తడిచెత్తలను డబ్బాలలో వేయాలని కోరారు అట్లు వేయడం వల్ల రోగాలు ప్రజలకు దరి చేరవన్నారు. ఏ రోజు కా రోజు పారిశుద్ధ కార్మికులు ఈ చెత్తనంతటినీ డంప్ యార్డుకు ట్రాక్టర్ల ద్వారా తరలించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు ఆరోగ్య జీవనం సాగించ వచ్చన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం కనుక చెత్తను కాలువలలో వేయకుండా చెత్త డబ్బాలలో వేసి మన పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దుటకు ప్రజల భాగ స్వామ్యం కావాలని తెలిపారు.

# కాంగ్రెస్ నేత రాహుల్ ది ఐరన్ లెగ్

**ప్రధాని నరేంద్ర మోడీ ది గోల్డెన్ లెగ్**

**ప్రధాని మోడీ శ్రీశైల దర్శనం అనంతరం బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా ఎన్ డి ఏ స్వీప్ చేసింది**

**లాలు ప్రసాద్ యాదవ్, తేజేస్వీ యాదవ్ ల పరిస్థితే వై ఎస్ జగన్ కు పడుతుంది**

**శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి**



**పల్లె వెలుగు శ్రీశైలం**
శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి ఎంత పవర్ ఫుల్లో బీహార్ ఎన్నికలే నిదర్శనం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం దర్శనం అనంతరం బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, ఎన్ డి ఏ స్వీప్ చేసి గతం కంటే ఎక్కువ అసెంబ్లీ స్థానాలు గెలుసుకుందని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ది ఐరన్ లెగ్ అని, ప్రధాని మోడీ ది గోల్డెన్ లెగ్ అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచన సన్మానం, స్వామి వార్ల తీర్థ ప్రసాదం అందించారు. శ్రీశైల మల్లన్న దర్శనం అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం ఎంత పవర్ ఫుల్లో ప్రధాని మోడీ పర్యటన, బీహార్ ఎన్నికల విజయం తెలియజేస్తుందన్నారు. ఇదేమి సంప్రదాయమో గాని పాకిస్తాన్ ఆర్మీ ని రాహుల్ పొగడతారు, ఆపరేషన్ సింధూర్ ను రాహుల్ ప్రశ్నిస్తారు, ఇంతకన్నా దేశ ద్రోహం ఏమైనా ఉందా అని బైరెడ్డి ప్రశ్నించారు. బీహార్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో గడ్డి కుంభ కోణంకు పాల్పడి జైలుకు వెళ్ళి వచ్చిన లాలు ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజేస్వీ యాదవ్ కు పట్టిన గతే మన రాష్ట్రంలో వైసీపీ అధినేత వై ఎస్ జగన్ కు పడుతుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఓట్ల చోరీ అనేది అసమర్థత రాహుల్ తప్పుడు ప్రచారమని బైరెడ్డి అన్నారు. ఎన్నో అక్రమాలకు పాల్పడి అవినీతి, అక్రమ సంపాదన కేసులో జైలుకు వెళ్లి వచ్చిన వైసీపీ నేత జగన్ కు కూడా లాలు ప్రసాద్ యాదవ్ గతి పడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు పరిపాలనలో ఎంతో అనుభవం ఉందని, జగన్ చెడగొట్టిన రాష్ట్రాన్ని బాగుచేస్తున్న సీఎం చంద్రబాబుకు శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దీవెనలు ఉన్నాయని బైరెడ్డి అన్నారు.

## ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధే నా లక్ష్యం.



ఆదోని శాసనసభ్యులు పార్థసారథి.
అమరావతి నగర్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 27:**

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ కాలనీలో 10 లక్షల రూపాయల వ్యయంముతో సిసి రోడ్డు నిర్మాణానము కొరకు భూమి పూజ కార్యక్రమలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి పాల్లొని భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ నేను ఎన్నికల సందర్భంగా ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చానని అందులో బాగముగానే ఈరోజు అమరావతి నగర్ కాలనీలో గడిచిన వారంరోజులలోనే రెండవసారి భూమి పూజ కార్యక్రమం చేపట్టడడము జరిగిందని ఇంతటితో ఆగకుండా నియోజకవర్గమంతటా అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. అంతేకాకుండా త్రాగునీరు సమస్యలను కూడా త్వరలోనే అధిగమించేలా చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, బిజెపి సీనియర్ నాయకులు వెల్లాల మధుసూదన్ శర్మ, బిజెపి నాయకులు ఉపేంద్ర, నూర్జహాన్, పరుశురాం,యశోదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# చందాల పేరుతో దందాలు సరికాదు.

**రాజకీయ అక్కసుతో పబ్బతి వేణు పై ఎరుపు కుట్ర.**
**పబ్బతి వేణుకు ఆర్యవైశ్యుల అండ.**
**ఎరుపు దందా బారిన పడిన బాధితులకు న్యాయం చేస్తాం.**
**శ్రీ వాసవి యువసేన సేవా సమితి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పట్టణంలో పి ఏ వి గ్రూప్ యజమాని శ్రీ వాసవి యువసేన సేవాసమితి ఫౌండర్ మరియు అధ్యక్షులు ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్ రెండు దశాబ్దాల కాలంలో వినియోగదారుల నమ్మకాన్ని చూడగొని వ్యాపార రంగంలో తనదైన సేవా కార్యక్రమాలతో రాజకీయాలలో ముందంజలో ఉన్నాడు. పి ఏ వి గ్రూప్ నిర్వహిస్తున్న నిర్మాణరంగంలో వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఎంతోమంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్న పీఏ వి గ్రూప్ సంస్థ యజమాని పబ్బతి వేణుగోపాల్ పై సిపిఐ పార్టీ వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడడం దారుణం



అని శ్రీ వాసవి యువసేన సేవా సమితి సెక్రటరీ సుంకు బాలసుబ్బయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందాల పేరుట దందాలు చేస్తున్న కొందరు వ్యక్తులకు వ్యాపారస్తులు సహకరించవద్దన్నారు. దందాలు చేస్తున్న ఇటువంటి వ్యక్తులను ప్రోత్సహించడం అంటే మనం ఉంటున్న ఇంటిని మనమే నిప్పు పెట్టుకున్నట్లు అవుతుందని హితవు పలికారు. రాజకీయంగా పబ్బతి వేణు ఎదుగుదలను ఓర్వలేక అక్కసుతో కొందరు వ్యక్తులు చేస్తున్న ఎరుపు కుట్రను ప్రజలు తిప్పి కొడతారు అన్నారు. ఎరుపు కండువాలు వేసుకొని వచ్చి దందా చేస్తూ ఇంటి పట్టాలి ఇప్పిస్తామని మాయమాటలు చెబుతూ పేద, మధ్య తరగతి ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇచ్చి మోసపోయిన బాధితులు మమ్మల్ని సంప్రదిస్తే చట్టపరమైన చర్యలకు సహాయం అందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పబ్బతి వేణుకు పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ అండగా నిలిచినందుకు శ్రీ వాసవి యువసేన సేవా సమితి తరపున వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ సతీష్ కుమార్, ట్రెజరీ గోవిందరాజు ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి.

వసతి గృహాలలో విద్యార్థులకు?
అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో వార్డెన్ లు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రైతుల నుండి ధాన్యం సేకరణ, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సిటిజన్ సర్వే, సంక్షేమ హాస్టళ్లలో పారిశుధ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశానికి నంద్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....జిల్లాలలో ఉన్న బాలికల, బాలుర వసతి గృహాలు, బీసీ



హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థిని, విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హాస్టల్ వార్డెన్ లు వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలన్నారు.

ఇకనుంచి ప్రతి వసతిగృహాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని వసతి గృహాలు అపరిశుభ్రంగా ఉన్నట్లయితే వార్డన్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు ఉన్న భవనాలను పరిశుభ్రంగా ఉంచుకొని పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. బాలికల వసతి గృహాలలో పిల్లలు



ఉతికిన బట్టలు ఆరేసుకునేందుకు 500 రూపాయల ఖర్చు చేసి ఒక తీగ కట్టలేని పరిస్థితులలో వార్డెన్ లు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతిగృహాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పటికీ వార్డెన్లకు ఏమాత్రం పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. హాస్టల్స్ ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు అపరిశుభ్రంగా ఉన్నట్లయితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని వసతి గృహ అధికారులు దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు..

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం రాత్రి గోపవరం గ్రామానికి చెందిన చుట్ల కుమార్ అతని భార్య ఇద్దరూ శిరివెళ్ల మండలం గంగవరం గ్రామంవైపు వెళ్లుతుండగా నంద్యాల–గిద్దలూరు జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కుమార్ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం బాధితుని భార్య మహేశ్వరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహానంది పోలీసులు తెలిపారు.

## రెగ్యులర్ కార్యదర్శిని కేటాయించండి




-జీనపల్లెలో కుంటుపడుతున్న సచివాలయ పాలన.

**శిరివెళ్ల : (పల్లెవెలుగు)**

సిరివెళ్ల మండల పరిధిలోని జీనపల్లి గ్రామంలో ఉన్నటువంటి గ్రామ వార్డు సచివాలయానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో గ్రామస్థాయిలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడుతున్నదని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ఇతర అభివృద్ధి పనులకు రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం పట్ల గ్రామంలో కొన్ని పనులు ప్రభుత్వ కార్యక్రమాలు గాని ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు గానీ సకాలంలో పూర్తి కావడం లేదని గ్రామస్తులు తెలియజేశారు.

గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి, సమగ్ర సమాచారం సేకరించి, ప్రజాప్రతినిధులకు అందజేయడానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉండాల్సిన అవసరాన్నీ గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీకి ఒక గ్రామ పంచాయితీ కార్యదర్శి పదవిని కేటాయించింది. ఇది 2002-01-01 నుంచి అమలులోకి వచ్చింది అయితే ఇంతవరకు కొన్ని గ్రామపంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శిలు లేకపోవడం ఇన్చార్జిల వల్లనే విధులు నిర్వహించాల్సి రావడం జరుగుతున్నదని తద్వారా అభివృద

# సామాజిక సేవ అందరి బాధ్యత






-అసోసియేట్ డీన్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ..

**మహానంది, పల్లె వెలుగు :**

సామాజిక సేవ మన అందరి బాధ్యత అని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో జాతీయ సేవ పథకం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..ఈ నెల 27 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులతో పలురకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు గ్రామంలోని రైతులు సాగుచేసే పంటలు, జీవన వివరాలు,పశువైద్యం, పచ్చదనం– పరిశుభ్రత, ప్రభుత్వ భవనాలకు వెల్లవేయడం, ప్రజాజీవన సంబంధాలు వంటి అనేక అంశాల్లో సేవాకార్యక్రమాలు చేపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం ఇన్చార్జ్ డాక్టర్ ఉమామహేశ్వరి, కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ మాధవి, డాక్టర్ సింధూజ, డాక్టర్ వీరయ్య, ఉప సర్పంచ్ రేష్మా, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, మాజీ సర్పంచ్ కోటయ్య, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నామినేషన్ దాఖలు.

వెల్దండ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ కు హాజరైన ఎమ్మెల్యే.

వెల్దండ నవంబర్ 27 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నామినేషన్ ఎన్నికల ఆర్ఓ అధికారి స్వీకరించారు. ప్రధాన మూడు పార్టీలో కాంగ్రెస్ అభ్యర్థి మొదటి నామినేషన్ దాఖలు చేసింది. నామినేషన్ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని నామినేషన్ వేయించారు. కాగా.. నామినేషన్ దాఖలు చేసే ముందు వెల్దండ మండల కేంద్రంలో గల బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్దండ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎర్ర శ్రీను ముదిరాజ్, ఎండి రషీద్, కొయ్యల



పుల్లయ్య, గుద్దేటి కిష్టాల్ , ముదిగొండ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వృత్తి రక్షణకు 68ఏండ్లు పోరాటం సూర్యాపేట



"గీత కార్మికుల హక్కుల కోసం 68 ఏండ్లుగా పోరాడు తున్నాం.. ఇంకా అనేక సమస్యలు పరిష్కారానికి నోచు కోలేదు. పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, రక్షణ పరికరాలు, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు, చెట్ల పెంపకానికి భూములు అత్యవసరం" అని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. సూర్యాపేట పట్టణంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ జరగనుంది. రాష్ట్ర 4వ మహాసభ ఈనెల 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. తొలి రోజు భారీ ప్రదర్శన, బహి రంగ సభ ఉంటుంది. రాష్ట్ర మహాసభ కల్లుగీ త కార్మికుల ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టంగా మారనుంది. సంప్రదాయ వృత్తిని కాపాడుకోవడం, గీత కార్మికుల జీవనోపా ధిని బలపర్చడం, పెండిం గ్ సమస్యల పరిష్కార దిశగా ఈ మహాసభలో చర్చకు రానున్నట్టు బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. మహాసభ ఏర్పాట్లు, పర్యవేక్షణపై గురువారం ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాయా?**

పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. గీత కార్మికులు ప్రమాదానికి గురైతే ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని కూడా చెప్పారు. వీటిలో నేటికీ ఒక్క హామీ అమలు కాలేదు.

**మహాసభ తరువాత తదుపరి కార్యాచరణ ఏమిటి?**

గీత కార్మికుల శ్రమను గుర్తించి వారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని మహాసభ డిమాండ్ చేస్తుంది. కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5000 కోట్లు కేటాయించాలి. ప్రమాదాలకు గురైన గీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలి. ప్రతి సొసైటీకీ చెట్ల పెంపకానికి ఐదెకరాల భూమి ఇవ్వాలి. కల్లులోని పోషకాలు, ఔషధ గుణాలపై ప్రభుత్వం ప్రచారం చేయడం ద్వారా మార్కెట్‌ను విస్తృతం చేయాలి. ప్రభుత్వం స్పందించకపోతే నిరసనలు, దీక్షలు, భారీ ర్యాలీలు చేపడతాం.

**సూర్యాపేటలో నిర్వహించడానికి ప్రత్యేక కారణం?**సూర్యాపేట ఉద్యమాలకు పురిటిగడ్డ. ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఎన్నో చారిత్రక కార్యక్రమాలకు ఈ పట్టణం వేదికైంది. అందుకే రాష్ట్ర 4వ మహాసభను ఇక్కడ నిర్వహించాలని నిర్ణయించాం. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా గీత కార్మికులు హాజరవుతారు.

**గీత కార్మికుల ప్రస్తుత పరిస్థితి ఏంటి..?**

తెలంగాణలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఎన్నో ఇబ్బందులకు లోనవుతున్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చు కోవాలంటే ప్రభుత్వాల సహకారం ఎంతో అవసరం. కానీ వృత్తి పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క పథకం కూడా పెట్టలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు కాలేదు. అధికారుల ను, మంత్రులను కలిసినా ఫలితం లేదు. కష్టాల్లో ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం చేయూత అవసరం. 50 ఏండ్లు నిండిన గీత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ అందించాలి, మరణించిన గీతకార్మికుని భార్యకు వెంటనే పెన్షన్ వర్తింపజేయాలి, ప్రతి సొసైటీకీ చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి కేటాయించాలి

## ఆదోని జిల్లా కావాల్సిందే అంటూ స్టిక్కర్లు విడుదల





**ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ చేతుల మీదుగా స్టిక్కర్లు విడుదల.**

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 27

అదోని జిల్లా కావాల్సిందే అంటూ స్టిక్కర్లు విడుదల చేసిన ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక నాయకులు.మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ చేతుల మీదుగా ఆయన కార్యాలయంలో స్టిక్కర్లు విడుదల. ముందుగా తమ వాహనాలకు స్టిక్కర్లు అంటించిన నాయకులు. కార్యక్రమం లో పాల్గొన్న కన్వీనర్ నూర్ అహ్మద్ నరేంద్ర యాదవ్, ఆదోని జిల్లా పాటల దర్శకుడు అభిరామ్, హఫీజ్, బాలు, షకీల్ తదితరులు పాల్గొన్నారు. ఒక కూల్ డ్రింక్ డీలర్ తమ వాహనాలకు ఆదోని జిల్లా స్టిక్కర్లు స్వచ్ఛందంగా అంటించుకుని ఆదోని జిల్లా కోసం తన మద్దతు చాటారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నూర్ అహ్మద్ తమ ఆరేళ్ల పోరాటం ఫలించి ఆదోని జిల్లా ఉద్యమం ప్రస్తుతం ఉవ్వెత్తున ఎగిసిపడుతోందని స్టిక్కర్లు జండాలతో మరింతగా ప్రజల్లోకి ఉద్యమం తీసుకువెళతామని తెలిపారు. దీనికి పూర్తిగా సహాయ సహకారాలు అందించి ప్రతి ఇంటికి ఆదోని జిల్లా ప్రచార సామాగ్రి స్టిక్కర్లు, జెండాలు వెళ్లే విధంగా సాయం అందిస్తానని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్ తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు కులమతాలు పార్టీలకతీతంగా ఆదోని జిల్లా కోసం పోరాడాలని ఆ విధంగా వారు ఆదోని ప్రాంతం అభివృద్ధి కోసం పాటుపడాలని నాయకులకు పిలుపునిచ్చారు.

## ప్రజల హక్కుల కోసం, వైద్య విద్య రక్షణ కోసం

ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త రాజీవ్ రెడ్డి,,,,, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ,,,,,, రచ్చబండ కార్యక్రమం,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 27:

గోనెగండ్ల మండలం అలువాల గ్రామంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమం అద్భుత స్పందనతో జరిగింది. ప్రజల సమస్యలను ముఖాముఖిగా వినడం, వెంటనే పరిష్కార మార్గాలను సూచించడం ప్రజల కోసం ప్రజల దగ్గరకు వచ్చే పాలనకు ఇది ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది.

ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ,గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను శ్రద్ధగా విని తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమంపై ప్రజలకు అవగాహన

కూటమి ప్రభుత్వం ముందుకు తెస్తున్న పి పి పి విధానం ద్వారా మెడికల్ కాలేజీల





ప్రైవేటీకరణ ప్రజల భవిష్యత్తును, ముఖ్యంగా పేద %౦% మధ్య తరగతి విద్యార్థుల అవకాశాలను ప్రమాదంలోకి నెట్టే చర్య అని నాయకులు స్పష్టం చేశారు.విద్య వ్యాపారం కాదు%౧% హక్కు!

అనే వైఎస్సార్సీపీ సిద్ధాంతాన్ని నిలబెట్టేందుకు,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న "కోటి సంతకాల సేకరణ" గురించి ప్రజలకు వివరించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలలో అవగాహన పెంచి,ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఈ సంతక ఉద్యమం ఎంత ముఖ్యమో తెలియజేశారు.వైద్యం %౦% విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ధనికులకు మాత్రమే పరిమితం కాకూడదనే సందేశాన్ని బలంగా తెలియజేశారు.అలువాల గ్రామ ప్రజలు ఈ ఉద్యమానికి విశేష స్పందన చూపారు.

వారి మద్దతు, సంతకాలు ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలకు ప్రజాస్వరం ఎలా ఎదురు నిలబడుతుందో చూపించాయి.

ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ కేవీ కృష్ణా రెడ్డి, అల్వాల ప్రమోద్ రెడ్డి మాజీ యంపిటీసి కే. రంగన్న వైస్ ఎంపీపీ,వెంకటరామి రెడ్డి, వైస్సార్సీపి సీనియర్ నాయకులు మహేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ మురళి,మునిస్వామి, రాముడు, అశోక్, దివాకర్, శిఖమని, భాస్కర్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్, పూలే జాతీయ అవార్డు అందుకున్న డా జేరిపోతుల పరశురాం




నవంబర్ 27, న్యూస్, జనగామ :

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీ అంబేద్కర్ ఆడిటోరియంలో పూలే అంబేద్కర్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి పి వి రత్నం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం జనగామ పట్టణానికి చెందిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ కు అంబేద్కర్ పూలే అవార్డు అందుకున్నారు. డా జేరిపోతుల పరశురామ్ విద్యార్థి, యువజన, వికలాంగుల, దళిత సంఘాలలో ఎన్నో పదవులు పొందారు. వారి హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు, కళా వేదిక అభివృద్ధి సంస్థ స్థాపించి బాలల హక్కుల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. వయోజన విద్య, బాల కార్మికుల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలచే ఎన్నో అవార్డులు అందుకున్నారు. 2016 లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సంఘాన్ని స్థాపించి అర్బీఐ స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పల్లె నుండి ఢిల్లీ వరకు ఎన్నో యాత్రలు చేసి ఢిల్లీ లో 23 సార్లు ధర్నా నిర్వహించి 18 మంది పార్లమెంట్ సభ్యులతో పార్లమెంట్ లో మాట్లాడించిన గొప్ప ఉద్యమకారుడు పరశురామ్ సామాజిక కార్యక్రమాలను గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు ను బీహార్ మాజీ మాజీ ముఖ్యమంత్రి జీతిన్ మాజీ మంత్రి పి వి రత్నం మాజీ చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు పరశురామ్ మాజీ పార్లమెంట్ సభ్యులు రవీంద్ర నాయక్ సమక్షంలో అవార్డు ప్రదానం చేశారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

కలసపాడు (పల్లెవెలుగు) :

కలసపాడు మండలం పరిధిలోని తెల్లపాడు గ్రామానికి చెందిన సుమారు 40 మంది అయ్యప్ప స్వాములు గురువారం శబరిమల యాత్రకు బయలు దేరారు. శబరిమల కొండ కోనల్లో పంబా నది తీరాన కొలువుదీరిన అయ్యప్ప స్వామి దర్శనానికి స్వాములు బయలుదేరగా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి పాటలు భజనలు సంకీర్తనలతో పూలవర్షం కురిపిస్తూ దైవదర్శనానికి వెళుతున్న అయ్యప్ప స్వాములకు శు భాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజులు భక్తిశ్రద్ధలతో కఠిన నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక ధ్యానంతో మణికంఠుని అనునిత్యం మనసున తలుచుకుంటూ పూజిస్తూ ఆరాధిస్తూ నిత్యం దైవారాధనతో గడిపిన అయ్యప్ప స్వాములు ఆ మణికంఠుని స్వయంగా





సందర్శించి వీక్షించి మనసారా పూజించి తరించాలన్న గొప్ప సంకల్పంతో శబరిమల యాత్రకు బయలుదేరారు. గురుస్వాములు చెప్పిన విధంగా నియమాలను పాటిస్తూ పూజలు చేస్తూ చన్నీటి స్నానం చేసి కటిక నేలపై పరుండి ఒంటి పూట భోజనంతో నియమ నిష్ఠలు కలిగి పూజలు చేసి అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరి వెళుతున్నట్లు గురుస్వాములు గూడపు రెడ్డి రమణారెడ్డి, కర్నాటి మధు రెడ్డి స్వాములు తెలిపారు. శబరిమల యాత్రకు వెళుతున్న సందర్భంగా

## బాల్య వివాహ నిర్మూలన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ..



**నవంబర్ 27, న్యూస్, జనగామ :**

వందరోజుల "చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ తెలంగాణ భారత్" కార్యక్రమంలో జనగామ జిల్లా పరిపాలన కీలక నిర్ణయాలు చేపట్టింది. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్‌ల నిర్మూలనకు సంబంధించిన ప్రత్యేక ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమ అధికారి కోదండరాములు మాట్లాడుతూ, బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటి నివారణకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ అవగాహన ప్రచారాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లి, ప్రతి కుటుంబానికి చేరే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా ఆదేశించారు. తరువాత జరిగిన కన్వర్జెన్సీ మీటింగ్ లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ు మహిళా %ు% శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, ఐ సి డి ఎస్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు. అధికారులు చైల్డ్ మ్యారేజ్ నిరోధానికి తీసుకోవాల్సిన కింది చర్యలపై సమగ్ర చర్చ జరిపారు. గ్రామ/వార్డు స్థాయిలో వివాహాలపై పర్యవేక్షణ బలోపేతం,అంగన్‌వాడీ, స్కూల్ టీచర్ల ద్వారా ప్రమాదంలో ఉన్న బాలికల గుర్తింపు,చైల్డ్‌లైన్ సేవల వినియోగంపై ప్రచారం, యువతలో అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు,బాలికలకు విద్య, భద్రతపై విభాగాల మధ్య సమన్వయం, కలెక్టర్ అన్ని శాఖలు సంయుక్తంగా పని చేస్తే జిల్లాను "చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ డిస్ట్రిక్ట్" గా మార్చడం సాధ్యమని నమ్మక వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్మన్ ఉప్పలయ్య, డిఆర్ డి ఓ వసంత, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ ఆఫీసర్ మాధవి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ విక్రమ్ కుమార్, ఏడి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఆఫీసర్ చౌడేశ్వరి, సిడిపిఓల సత్యవతి, డి సి పి ఓ రవికాంత్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శారద, చైల్డ్ కోఆర్డినేటర్ రవికుమార్, సఖి సెంటర్ కోఆర్డినేటర్ రేణుక, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెంట్ సంపత్,జస్ట్ రైట్స్ చిల్డ్రన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ మరియు అంగన్వాడి సూపర్వైజర్స్ అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీ అండ్ సన్స్ హెచ్పి పెట్రోల్ పంప్ బ్రాండ్ ఓపెనింగ్,,,,,









**ఎమ్మిగనూరు సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 27 కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి, కే పి అండ్ సన్స్ అధినేత కదిరి కోట సునీల్‌కుమార్ ఆహ్వానం అత్యంత ప్రతిష్టాత్మకంగా కేపీ %ు% సన్స్ పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఫ్యులింగ్ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. కార్యక్రమంలో పట్టణ %ు% గ్రామీణ వైఎస్సార్సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కోట సునీల్‌కుమార్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# మొదలైన నామినేషన్ల పర్వం

హైదరాబాద్

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు మందకొడిగా సాగింది. తొలి రోజు నామినేషన్లు దాఖలు చేయడానికి ఆశావహులు అంతగా ఆసక్తి చూపలేదు. ఇంకా రెండు రోజులు గడువుండటంతో పాటు నామినేషన్ వేయడానికి కావాల్సిన డాక్యుమెంట్లను సమకూర్చుకోవడం తదితర అంశాలపైనే అభ్యర్థులు దృష్టి పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు 3,242, 37,440 వార్డులకు కేవలం 1,821 నామినేషన్లు దాఖలయ్యాయి. 318 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న నల్లగొండలో అత్యధికంగా 421 నామినేషన్లు వచ్చాయి. 48 స్థానాలున్న ములుగు జిల్లాలో అత్యల్పంగా 22 నామినేషన్లు వచ్చాయి. 1,246 వార్డుమెంబర్లకు గాను సంగారెడ్డిలో అత్యధికంగా 149, మెదక్, కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లాల్లో 4 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్ర, శనివారాల్లో పెద్ద ఎత్తున ఆశావహులు క్యూ కడతారని భావిస్తున్నారు.

బలవంతంగా ఏకగ్రీవం చేస్తే ఎన్నిక నిలిపివేత సర్క్యులర్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు జరిగితే ఆ ఎన్నికను నిలిపి వేయాలని జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరంద సర్క్యులర్ జారీ చేశారు. వేలం ద్వారా, బలవంతంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు జరిగే ఏకగ్రీవాలపై అధికారులకు ఎన్నికల కమిషన్ కీలక సూచనలు చేసింది. ఎన్నికల్లో వేలంపై ప్రత్యేక పర్యవేక్షణ విభాగం ఏర్పాటు చేస్తున్నట్టు మకరంద తెలిపారు. ఏదైనా గ్రామంలో బలవంతంగా నామినేషన్లను ఉపసంహరిస్తు న్నారని ఫిర్యాదులు అందినప్పుడు, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని డీఈవోకు సూచించారు.

రాష్ట్ర స్థాయి ఎంసీసీ కమిటీ ఏర్పాటు

పంచాయతీల ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సీఎస్ చైర్మెన్‌గా జనరల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు సక్రమంగా జరిగేలా ఈ కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టనుంది.

లీగల్ సెల్ ఏర్పాటు




గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు, ఇతర ఎన్నికల వ్యవహారాలపై కోర్టుల్లో వరుస పిటిషన్లు దాఖలవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం లీగల్ సెల్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం పంచాయ తీరాజ్ శాఖ డైరెక్టర్ సృజన సర్క్యులర్ జారీ చేశారు. ముగ్గురు సూపరింటెండెంట్ స్థాయి అధికారులను ఈ సెల్‌కు నియమించారు. లీగల్ సెల్‌లో కిషన్ సింగ్, మాధురి లత, క్రాంతి కిరణ్‌లు సూపరిండెంట్‌లుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. కోర్టుల్లో కొత్తగా దాఖలయ్యే కేసులకు జిల్లా స్థాయి అధికారులు 24 గంటల్లోగా ప్రభుత్వ తరఫు న్యాయవాదులకు వివరాలు పంపాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయడానికి, కోర్టు కేసులు ఎన్నికలను ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక సెల్ జిల్లాలన్నింటితో సమన్వయం చేస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది.

# రాష్ట్రంలో రాక్షస పాలన

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

### హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్,

చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. ప్రజా ప్రతీకార పాలన.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగా రాత్రికి రాత్రే మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్‌లు టాస్క్‌ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ సుమంత్ ని అరెస్ట్ చేయలేదన్నారు. అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేశ్ పోలీసుల రిమాండ్‌లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాయలేదని ఆయన విమర్శించారు. డిసి బసు కేసును అనుసరించి కేసు తీర్పు ప్రకారం రాజేశ్ తల్లిని తన కుమారుడితో ఎందుకు కలవనీయలేదని ఐదు రోజుల పాటు నిందితుడిని పోలీస్ స్టేషన్‌లో ఉంచకూడదని వారికి తెలియదా అన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజేశ్‌ని ఎందుకు కాపాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో పేదల జీవితాలు లాకప్‌లోనే తెల్లారుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేశ్‌ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే ఆయన మృతి చెందారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎత్తిపోతల పథకానికి రూ.5 కోట్ల ప్రాజెక్టును రాత్రికి రాత్రే రూ.50 కోట్లకు పెంచడం అవినీతి కాక మరేమిటన్నారు. ఏమాత్రం ప్రణాళిక లేకుండా కొడంగల్ నారాయణపేట ప్రాజెక్ట్‌కు రూ.4 వేల కోట్లు కేటాయించారని ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు.



ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనలో 8 మంది సజీవ సమాధి అయ్యారని, ఇందుకు మంత్రి ఉత్తమ్‌పై కేసు పెట్టలేదన్నారు. రాజేశ్‌కు నేర చరిత్ర లేదని అతనొక్కడే కుటుంబానికి ఆధారమని, త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానని తెలిపారు. న కుమారుడి ఆరోగ్యం బాగాలేదని రాజేశ్ తల్లి ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తానని పోలీసుల ఎదుట నెత్తి నోరు బాదుకున్నప్పటికీ పోలీసులు వినలేదని, నాణ్యమైన వైద్యం అందించకుండా చంపారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయనను అప్రూవర్‌గా తీసుకుని కేసును విచారించాల్సింది పోయి ఏకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని జీవించే హక్కును కాపాడుతానని చెబుతుంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రతిరోజు ప్రజా పాలన ఇందిరమ్మ పాలన అంటూ పేదలను చంపుతున్నారని, జీవించే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. చేవెళ్ల సాక్షిగా దళితులను బాగా చూసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వాగ్దానం చేయించి ఈరోజు ప్రాణాలు తీస్తున్నారన్నారు. ,292 ఎకరాల భూమిని ఆగమేఘాల మీద పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల కుంభకోణం చేసి ఆ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధికులకు కట్టబెట్టారన్నారు. కావాలనే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి చెందిన పేద వర్గాల అధికారులను ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అందులో భాగమే సూర్యాపేట ప్రాంతానికి చెందిన అంబేద్కర్ అని అధికారి అరెస్ట్ అని పేర్కొన్నారు. బడుగు వర్గాల అధికారులపై ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయిస్తుంటే ఆ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు అడ్లూరి భట్టి, వివేక్, రాజనర్సింహ ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. చిలుకూరు ఎస్ఐపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, రాజేశ్ మృతదేహానికి రీపోస్ట్‌మార్టం నిర్వహించాలన్నారు. గ్రేహౌండ్స్ తరహాలో ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులతో ప్రత్యేక రక్షణ దళం ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల కోసం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బాధితులకు లైసెన్స్ వెపన్స్ ఇచ్చి శిక్షణ ఇవ్వాలన్నారు. నిజాయితీ చూపిన ఎస్సీ, ఎస్టీ అధికారులకు ఆక్సిలరీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ÷ూజేశ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు రాజేశ్ కుటుంబానికి 5 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, తల్లికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు బావ సారూప్యం కలిగిన సంఘాలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు

## వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

### పశ్చిమ వాయువ్య దిశగా పయనం

### తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

హైదరాబాద్,

తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక%-%నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 %-% డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.

## రక్షణ సామర్థ్యాన్ని బలోపేతానికి తైవాన్ చర్యలు

### 40 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్ కేటాయింపు

న్యూఢిల్లీ,

చైనా నుంచి ముప్పు తీవ్రమవుతున్న వేళ, తైవాన్ తన రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు సంచలన నిర్ణయం తీసుకుంది. రాబోయే ఎనిమిదేళ్లలో రక్షణ రంగం కోసం 40 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 3.3 లక్షల కోట్లు) భారీ బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్లు అధ్యక్షుడు విలియం లాయ్ చింగ్-తె ప్రకటించారు. టెక్నాలజీ, ఆవిష్కరణలతో 'అభేద్యమైన తైవాన్'ను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. చైనాతో విభేదాల కారణంగా గత దశాబ్ద కాలంగా డిఫెన్స్ రంగంపై తైవాన్ భారీగా ఖర్చు చేస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి నేపథ్యంలో గత కొన్నేళ్లుగా తైవాన్ తన రక్షణ వ్యయాన్ని పెంచుతోంది. ఈ క్రమంలో, 2027 నాటికి చైనాను ఎదుర్కొనేందుకు తమ సైన్యం అత్యున్నత స్థాయి యుద్ధ సన్నద్ధతను సాధిస్తుందని లాయ్ బుధవారం తెలిపారు. అమెరికా అధికారులు కూడా చైనా సైనిక చర్యకు ఇదే సమయాన్ని అంచనా వేస్తున్నట్లు గతంలో పేర్కొనడం గమనార్హం. "ప్రజాస్వామ్య తైవాన్‌ను శాశ్వతంగా కాపాడగల రక్షణ సామర్థ్యాలను నెలకొల్పడమే మా అంతిమ లక్ష్యం" అని లాయ్ వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. ఈ అదనపు నిధులను అమెరికా నుంచి కొత్త ఆయుధాల కొనుగోలు, అసమాన యుద్ధ తంత్రాలను మెరుగుపరచుకోవడం, 'టి-డోమ్' అనే బహుళ-స్థాయి గగనతల రక్షణ వ్యవస్థ అభివృద్ధికి వెచ్చించనున్నట్లు ఆయన వివరించారు. తైవాన్ నిర్ణయాన్ని ఆ దేశంలోని అమెరికా రాయబారి రేమండ్ గ్రీన్ స్వాగతించారు. మరోవైపు, 'బాహ్య శక్తుల' ఒత్తిడితోనే తైవాన్ ఈ నిర్ణయాలు తీసుకుంటోందని చైనా ఆరోపించింది. అయితే, ఈ బడ్జెట్ ప్రతిపాదనకు పార్లమెంటులో ఆమోదం లభించడం అంత సులభం కాదు. చైనాతో సత్సంబంధాలను కోరుకునే ప్రధాన ప్రతిపక్షమైన క్యుమింటాంగ్ పార్టీ, బడ్జెట్‌ను వ్యతిరేకిస్తోంది. ఇంత భారీ మొత్తంలో ఖర్చు చేసేందుకు తైవాన్ వద్ద డబ్బు లేదని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అంతర్గత రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూనే తైవాన్ తన రక్షణ వ్యూహాన్ని ముందుకు తీసుకెళుతోంది.

## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ

### ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 లక్షలు వసూలు

### సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలో మరో ఐటీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరిట ఒక్కో విద్యార్థి, నిరుద్యోగి నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసి కంపెనీ డైరెక్టర్ పరారైనట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు చేసింది.రూ.3 లక్షలు చెల్లిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామని ఈ సంస్థ నమ్మబలికింది. దీంతో వందలాది మంది డబ్బులు చెల్లించారు. విద్యార్థులను మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో కంపెనీ డైరెక్టర్ స్వామినాయుడు పరారయ్యాడు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

నిజామాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా



చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేవంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంధ సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో హహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

## చెక్ డ్యామ్ ధ్వంసంపై విచారణ ముమ్మరం

జమ్మికుంట,

జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని మానేరు వాగు పై నిర్మించిన కొత్త చెక్ డ్యామ్ ధ్వంసం అయింది. ఇసుక మాఫియా బ్లాస్టింగ్‌తో ధ్వంసం చేసినట్లు ఇరిగేషన్ అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవానికి ముందే ఈ టన జరిగింది. 90 మీటర్ల పొడవు పగుళ్లు, మూడు చోట్ల బ్రీచ్‌లు ఏర్పడ్డాయి. ప్రభుత్వానికిరూ. 3 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన ద్వారా 3,000 ఎకరాల ఆయకట్టు ప్రభావితమవుతుందని, వెంటనే 100 ఎకరాల్లో పంటలు నాశనం కావచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫోరెన్సిక్ టీమ్, నిపుణులు స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రకారం అక్రమ ఇసుక వ్యాపారానికి ఈ చెక్ డ్యాం అడ్డంకిగా మారిందన్న కారణంతో పేల్చేశాని భావిస్తున్నారు రోజుకు 300-400 ట్రాక్టర్లు, ట్రక్‌లతో హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా చేస్తున్న మాఫియా, నీటి నిల్వ కారణంగా ఇసుక తవ్వలేకపోవడంతో జిలెటిన్ స్టిక్‌లు, డిటోనేటర్‌లతో బ్లాస్టింగ్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఇది సహజ కారణాల వల్ల కాదు, ఉద్దేశపూర్వకంగా పేల్చినట్లు కనిపిస్తోంది. మూడు చోట్ల 90 మీటర్ల పొడవు పగుళ్లు, బ్రీచ్‌లు ఏర్పడ్డాయి అధికారులు ప్రకటించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ దర్యాప్తు కొనసాగుతోందని చెబుతున్నారు. హైదరాబాద్ లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి టీమ్ నవంబర్ 24న స్థలాన్ని పరిశీలించింది. సహజ కారణాలా, ఉద్దేశపూర్వక బ్లాస్టింగ్ కావడమా అని నిర్ధారించడానికి సాంపిల్స్ సేకరించారు. కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ కూడా స్థలాన్ని పరిశీలించి, రైతుల ఆందోళనలను విన్నారు. ఈ ఘటనపై రాజకీయ కలకలం రేగింది. బీఆర్ఎస్ మాజీ మంత్రి టి. హరీశ్ రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కె. సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు డి. మనోహర్ రెడ్డి, ఆర్. బాలకిషెన్, ఎస్. రవి శంకర్‌లు నవంబర్ 25న స్థలాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ ఇసుక మాఫియా పేల్చింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌కు కూడా ఇదే కారణమా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి, నిందితులపై చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నిర్మాణ లోపమైతే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌ను బ్లాక్‌లిస్ట్ చేయాలని, టెండర్లు రద్దు చేయాలని కోరారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై పరిశీలనకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జమ్మికుంటలోని తనుగుల-గుంపుల చెక్ డ్యామ్‌లో విస్తృత నిర్మాణ లోపాలు, చెక్ డ్యామ్‌లు కూలిపోవడం పెద్ద సమస్య అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంది.

## ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బురఖా వివాదం

### నిబంధనలపై మహిళా సెనేటర్ వినూత్న నిరసన

న్యూఢిల్లీ,

ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖాపై వివాదం నెలకొంది. దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళా సెనేటర్ బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరుకావడంపై తోటి సభ్యులు అభ్యంతరం తెలిపారు. బురఖాను నిషేధించాలన్న ఆమె ప్రతిపాదనను తిరస్కరించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. సదరు సెనేటర్ ను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు.ఆస్ట్రేలియాలో బురఖాను, ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సెనేటర్ పౌలిన్ హాన్ సన్ (71) పార్లమెంట్ లో ఓ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చకు కూడా తోటి సెనేటర్లు అంగీకరించకపోవడంపై మండిపడ్డ హాన్ సన్.. దీనికి నిరసనగా తల నుంచి పాదం వరకు కప్పి ఉంచే బురఖా ధరించి పార్లమెంట్ కు వచ్చారు. అయితే, బురఖాలో సమావేశాలకు హాజరుకావడం పార్లమెంట్ తో పాటు తోటి సెనేటర్లను అవమానించడమేనని, హాన్ సన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని మిగతా సెనేటర్లు విమర్శించారు. హాన్ సన్ తీరుపై స్పీకర్ కూడా మండిపడ్డారు. వెంటనే సభకు క్షమాపణ చెప్పాలని ఆదేశించారు. దీనికి హాన్ సన్ ససేమిరా అనడంతో స్పీకర్ ఆమెను ఫిబ్రవరి వరకూ సస్పెండ్ చేశారు.

## మరోసారి తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,

: గోల్డ్ లవర్స్ గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఎందుకంటే.. గత రెండు, మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పసిడి పరుగులు కాస్త తగ్గించినట్టుగా కనిపిస్తుంది. ఏడాది ఆరంభం నుండి ప్రజల్ని బెంబేలెత్తిస్తూ పరిగెత్తిన పసిడి ఇప్పుడు మెల్లిగా దిగివస్తున్నట్టుగా కనిపిస్తుంది. గత మూడు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వచ్చింది. నవంబర్ 24 సోమవారం 24క్యారెట్ల బంగారం 10గ్రాములు రూ. 1,25,130 ఉండగా, అది స్వల్పంగా తగ్గింది. ఈ రోజుకు 1,25,120కి తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,660 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల ధర రూ.1,15,190 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,70,900 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14690 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,270, 22 క్యారెట్ల ధర రూ.1,14,840 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. కేరళలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది.

# ప్రమాదవశాత్తు బాస్కెట్‌బాల్ ప్లేయర్ మృతి



హరియాణాలో విషాదం జరిగింది. ఆ రాష్ట్రానికి చెందిన హార్దిక్ (16) అనే జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ప్రాక్టీస్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ బాస్కెట్‌బాల్ హూప్ పోల్ మీద పడడంతో కోర్టులోనే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. 16 ఏళ్ల బాస్కెట్‌బాల్ ఆటగాడు హార్దిక్ లఖన్ మజ్రా గ్రామంలోని స్పోర్ట్స్ గ్రౌండ్‌లో బాస్కెట్‌బాల్ కోర్టులో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లాడు. ప్రాక్టీస్ సమయంలో బాస్కెట్‌బాల్ హూప్‌ను పట్టుకొని వేలాడుతుండగా, అకస్మాత్తుగా పోల్ విరిగి అతడి ఛాతిపై పడింది. దీంతో హార్దిక్ అక్కడికక్కడే కుప్పకూలాడు. ఆ సమయంలో అక్కడే కోర్టులో ఉన్న ఇతర ప్లేయర్లు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే హార్దిక్ మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. స్కెట్‌బాల్‌లో అద్భుతమైన ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్న హార్దిక్ భారత జట్టుకు ఎంపికయ్యాడు. అతను ఇటీవల భారత జట్టు శిబిరం నుంచి తిరిగి వచ్చి, రానున్న పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. కానీ ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుడు బాస్కెట్‌బాల్‌లో అద్భుతంగా రాణించి పేరు సంపాదిస్తాడనుకుంటే, విధి ఇలా చేసిందంటూ అతడి తల్లిదండ్రులు విలపించారు. కాగా, హార్దిక్‌కు ఒక తమ్ముడు ఉన్నాడు. అతను కూడా మంచి బాస్కెట్‌బాల్ ఆటగాడే కావడం విశేషం. కాగా, రెండు రోజుల కిందట అదే రాష్ట్రం జజ్జర్ జిల్లాలోని బహదూర్‌గఢ్‌లోని హోషియార్ సింగ్ స్పోర్ట్స్ స్టేడియంలో ఇలాంటి ఘటనే జరిగింది. 15ఏళ్ల అమన్ అనే బాస్కెట్‌బాల్ ఆటగాడు కూడా ఇదే తరహాలో ప్రాణాలు కోల్పోయాడు. కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో అమన్‌పై బాస్కెట్‌బాల్ స్తంభం మీద పడడంతో మృతి చెందాడు. దీంతో హరియాణాలో క్రీడా మౌలిక సదుపాయాల పరిస్థితులపై అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ పనులు సకాలంలో జరిగితే ఇలాంటి ప్రమాదాలు జరిగేది కావని అభిప్రాయపడుతున్నారు.

# నా భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే

● భారత కోచ్ గంభీర్ సంచలన కామెంట్స్



గువాహటి టెస్టులో సౌతాఫ్రికాపై భారత్ ఘోర ఓటమి చవిచూసింది. 408 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. పరుగుల పరంగా టెస్టు క్రికెట్ చరిత్రలో టీమ్‌ఇండియాకు ఇదే అతి పెద్ద ఓటమి. దీంతో సౌతాఫ్రికాతో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ క్లీన్‌స్వీప్ అయ్యింది. అయితే ఈ సిరీస్ ఫలితంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అతడి కోచింగ్ పీరియడ్‌లోనే గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్‌పైనా 3-0తో భారత్ క్లీన్‌స్వీప్ అయ్యింది. ఒక కోచ్ పీరియడ్‌లో స్వదేశంలో భారత్ రెండుసార్లు క్లీన్‌స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి. దీంతో గంభీర్‌పై ఒత్తిడి పెరుగుతోంది. అతడు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలే వల్లే జట్టుకు ఈ పరిస్థితి అంటూ నెటిజన్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో రెండో టెస్టు మ్యాచ్ అనంతరం స్వయంగా గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో కోచ్‌గా తన భివిష్యత్ ఏంటని మీడియా ప్రశ్నించగా, గంభీర్ సంచలన కామెంట్స్ చేశాడు. నా భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే. అంతిమంగా భారత్‌లో క్రికెటే ముఖ్యం. నేను కాదు. ఈ విషయాన్ని నేను కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న రోజే చెప్పాను. ఈరోజు కూడా అదే చెబుతున్నా. అయితే ఇంగ్లాండ్ సిరీస్‌లో అద్భుతమైన ఫలితాలు రాబట్టింది కూడా మేమే అనే విషయాన్ని జనాలు అని మర్చిపోతున్నారు. కానీ అందరూ న్యూజిలాండ్ సిరీస్ గురించే మాట్లాడుతున్నారు'అలా అయితే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ ట్రోఫీలు కూడా గెలిచింది నా కోచింగ్ పీరియడ్‌లోనే. ఇప్పుడున్న జట్టులో కుర్రాళ్లే ఎక్కువ. వాళ్లకు ఉన్న అనుభవం తక్కువ. కుదురుకోవడానికి వాళ్లకు కాస్త సమయం పడుతుందని నేను ఇదివరకే చెప్పాను. కుర్రాళ్లుకు ఇంకా టైమ్ ఇవ్వాలి. అయినా ఓటమిపై అందర్నీ నిందించాలి. ఓటమికి అందరిదీ బాధ్యతే' అని గంభీర్ అన్నాడు. తాజా ఓటమితో భారత్ స్వదేశంలో ఆడిన గత 7 మ్యాచ్‌ల్లో ఐదింట ఓటమిపాలైంది. ఇక గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత 19 టెస్టుల్లో 10 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా ఓడింది. గతేడాది స్వదేశంలో భారత్, న్యూజిలాండ్‌ను ఢీ కొట్టింది. ఆ సిరీస్‌ను కూడా 3-0తో కోల్పోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటలోనూ భారత్ విఫలమైంది. ఆసీస్‌తో ఆడిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా 1- 3 కోల్పోయింది. అయితే ఈ ఏడాది యంగ్ ప్లేయర్లతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్‌ఇండియా మంచి ఫలితం రాబట్టింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకుంది. స్వదేశంలో సౌతాఫ్రికాపై వైట్‌వాష్‌కు గురికావడం భారత్‌కు 25ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా సౌతాఫ్రికా 2000 సంవత్సరంలో భారత్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. అంతేకాకుండా ఈ సిరీస్‌లో రెండు టెస్టుల్లోనూ భారత్ నుంచి ఏ ఒక్క బ్యాటర్ కూడా మూడంకెల స్కోర్ అందుకోలేదు. గత 30ఏళ్లలో స్వదేశంలో టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా ప్లేయర్లు సెంచరీ చేయకపోవడం ఇదే తొలిసారి.

# సారీ ఫ్యాన్స్.. క్షమించండి

● టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్




భారత క్రికెట్ అభిమానులకు టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ క్షమాపణలు చెప్పాడు. సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయామని, తమను మన్నించాలని కోరాడు. గౌహతి వేదికగా బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో సౌతాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో టీమిండియాను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలుపొందింది. వరుసగా రెండో ఏడాది టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. దాంతో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో దూరమవడంతో వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ జట్టును నడిపించాడు. కానీ 93 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలోనే ఏన్నడు లేని పరాజయాన్ని టీమిండియా చవిచూసింది. ఈ క్రమంలోనే అభిమానులకు క్షమాపణలు చెబుతూ రిషభ్ పంత్ సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పంచుకున్నాడు. 'గత రెండు వారాలుగా మేం సరిగ్గా ఆడలేదనేది నగ్న సత్యం. జట్టుగా.. వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని, కోట్లాది మంది భారతీయుల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావాలని కోరుకుంటాం. కానీ ఈ సారి మేం మీ అంచనాలను అందుకోలేకపోయాం. అందుకు మమ్మల్ని క్షమించండి. కానీ క్రీడల్లో ఓటమి ఎప్పుడూ జట్టుగా.. వ్యక్తిగతంగా గుణపాఠం నేర్పుతుంది. మరింత మెరుగవ్వాలని విషయాన్ని సూచిస్తుంది. భారత్ దేశానికి ప్రాతినిధ్యం వహించడం మా జీవితాల్లోనే మాకు దక్కిన అతిపెద్ద గౌరవం. ఈ జట్టు సామర్థ్యం ఏంటో మాకు తెలుసు. మేం మరింత కష్టపడుతాం. మా ఆటపై మరింత ఫోకస్ పెడ్తాం. వ్యక్తిగతంగా జట్టుగా నేలకు కొట్టిన బంతిలా తిరిగి వస్తాం. మీ అమితమైన మద్దతు, ప్రేమకు ధన్యవాదాలు. జైహింద్'అని పంత్ తన సుదీర్ఘ పోస్ట్‌లో పేర్కొన్నాడు. టెస్ట్ సిరీస్ కోల్పోయిన టీమిండియా.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ కోసం సిద్ధమవుతోంది. నవంబర్ 30న రాంచీ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తో కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. బుమ్రా, సిరాజ్, శుభ్‌మన్ గిల్‌కు రెస్ట్ ఇచ్చారు. కేఎల్ రాహుల్ భారత జట్టును నడిపించనున్నాడు.

# అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా దీప్తి శర్మ



మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం మార్కీ ప్లేయర్స్‌తో ప్రారంభమైంది, ఈ కేటగిరీలో మొత్తం 8 మంది క్రీడాకారులు ఉన్నారు. 7 మార్కీ క్రీడాకారులకు వారి జట్లు లభించాయి, అయితే ఈ రౌండ్‌లో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అలీసా హీలీని ఎవరూ కొనలేదు. ఈ రౌండ్‌లో అత్యంత ఖరీదైన క్రీడాకారిణి ఆల్ రౌండర్ దీప్తి శర్మ, యూపీ వారియర్స్ ఆమె కోసం ఆటీఎం ని ఉపయోగించింది. దీప్తి శర్మ తిరిగి యూపీ వారియర్స్‌కు వెళ్లడంపై సంతోషం వ్యక్తం చేస్తూ జియోహాట్‌స్టార్‌లో మాట్లాడుతూ, "చాలా బాగుంది. నేను యూపీకి చెందినదాన్ని, కాబట్టి ఏదో ఒక విధంగా ఈ జట్టుతో నాకు అనుబంధం ఉంది. ఇక్కడి నిర్వహణ చాలా బాగుంది. మహిళల ప్రీమియర్ లీగ్ నా ప్రదర్శనను మెరుగుపరచడానికి చాలా సహాయపడింది." దీప్తి శర్మ మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం జాబితాలో మూడో స్థానంలో ఉంది, ఆమెకు ముందు అలీసా హీలీని ఎవరూ కొనలేదు. హీలీని కొనకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలాసేపు దీప్తిపై కూడా ఏ జట్టు బిడ్ వేయలేదు, చివరకు ఢిల్లీ ఆమెపై ఆమె బేస్ ప్రైస్‌తో బిడ్ వేసింది. ఆ తర్వాత ఏ జట్టు ఆసక్తి చూపించకపోవడంతో ఆమె ఢిల్లీకి అమ్ముడుపోయింది. కానీ యూపీ ఆమెపై ఉపయోగించింది, ఆ తర్వాత ఢిల్లీ తన తుది ధర 3 కోట్ల 20 లక్షల రూపాయలుగా పేర్కొంది. యూపీ ఉపయోగిస్తూ దీప్తిని కొనుగోలు చేసింది. మార్కీ రౌండ్‌లో యూపీ వారియర్స్ ముగ్గురు ఆటగాళ్లను కొనుగోలు చేసింది. దీప్తి శర్మ (3.2 కోట్లు)తోపాటు ఈ రౌండ్‌లో సోఫీ ఎక్లెస్టన్ (85 లక్షలు), మెగ్ లానింగ్ (1.9 కోట్లు)ను కూడా కొనుగోలు చేసింది. ఈ రౌండ్‌లో గుజరాత్ జెయింట్స్ ఇద్దీ ఆటగాళ్లను (సోఫీ డివైన్, రేణుకా సింగ్) తమ జట్టులో భాగం చేసుకుంది. ఆశా శోభనను యుపి వారియర్స్ సొంతం చేసుకుంది. ఇతర జట్లు కూడా శోభనపై ఆసక్తిని వ్యక్తం చేయడంతో ఆమె ధర 30 లక్షల రూపాయల నుంచి 1 కోటి రూపాయలకు పెరిగింది. ఆశా బేస్ ధర 30 లక్షల రూపాయలు ఈ వేలంలో ఆమె మునుపటి ఎడిషన్ కంటే 11 రెట్లు ఎక్కువ డబ్బు అందుకుంది. ఆశా శోభన మార్చి 16, 1991న కేరళలోని త్రివేండ్రంలో జన్మించిన ఆల్ రౌండర్. 34 ఏళ్ల ఆమె ఇప్పటివరకు భారతదేశం తరపున రెండు వన్డేలు, ఆరు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఆమె ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022/23, 2023/24 ఎడిషన్‌లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడింది. ఆశా శోభన ఇప్పటివరకు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సిబి తరపున 15 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టింది. ఆమె బ్యాటింగ్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయినప్పటికీ, ఆమెకు ఆ సామర్థ్యం ఉంది. 2026 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో ఆశా శోభన దుమ్మురేపింది. గత సంవత్సరం కంటే 11 రెట్లు ఎక్కువ సంపాదించింది. రాబోయే ఎడిషన్ కోసం, ఆమె బేస్ ధర 30 లక్షలుగా నిర్ణయించింది. ఆమె ధర 1 కోటికి చేరుకుంది.

# శ్రీచరణికి కోటి 30 లక్షలు



వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) మెగా వేలంలో టీమిండియా స్టార్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీ చరణికి రూ. 1.30 కోట్ల జాక్‌పాట్ ధర దక్కింది. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా గురువారం జరిగిన మెగా వేలంలో ఈ కడప బిడ్డను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన శ్రీచరణి కోసం యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ రూ.1.30 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకుంది. గత సీజన్‌లోనూ శ్రీ చరణి ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడింది. రూ. 50 లక్షల భారీ ధరకు ఈ తెలుగు తేజాన్ని ఢిల్లీ కొనుగోలు చేసింది. డబ్ల్యూపీఎల్ 2025 సీజన్‌లో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన శ్రీ చరణి.. 4 వికెట్లతో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చింది. ఈ అద్భుత ప్రదర్శనతోనే టీమిండియాకు ఆడే అవకాశం అందుకున్న శ్రీచరణి ఏకంగా.. మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఎంపికైంది. మెగా టోర్నీలో 21 ఏళ్ల శ్రీ చరణి అదరగొట్టింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన ఈ ఆంధ్రా అమ్మాయి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. ఈ 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ముఖ్యంగా సెమీస్, ఫైనల్లో ఆమె కట్టుదిట్టమైన బౌలింగ్ టీమిండియా విజయానికి బాటలు వేసింది. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచింది. ఈ ప్రదర్శనే వేలంలో శ్రీ చరణి కోట్లు పలికేలా చేసింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇదే తొలి మెగా ఆక్షన్ కాగా.. మల్లికా సాగర్ ఆక్షనీర్‌గా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హీలీతో మెగా వేలం ప్రారంభం కాగా.. ఆమెను తీసుకోవడానికి ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. దాంతో ఆమె తొలి రౌండ్‌లో అన్‌సోల్డ్‌గా నిలిచింది. మరోసారి ఆమె పేరును వేలం వేసే అవకాశం ఉంది. న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేయగా.. కివీస్‌కే చెందిన అమెలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్లకు తీసుకుంది.

# పని గంటల వివాదంపై కీర్తి సురేశ్ తెలివైన సమాధానం



సినీ పరిశ్రమలో కొన్ని నెలలుగా చర్చనీయాంశమైన '8 గంటల పని' వివాదంపై ప్రముఖ నటి కీర్తి సురేశ్ స్పందించారు. తన కొత్త చిత్రం 'రివాల్వర్ రీటా' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ నటి దీపిక పదుకొణె ప్రారంభించిన ఈ చర్చపై కీర్తి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.పనివేళల గురించి మాట్లాడుతూ.. "నేను 9 నుంచి 6 గంటలైనా, 9 నుంచి 9 గంటలైనా పనిచేయగలను. అదొక సమస్య కాదు. కానీ ఉదయం 9 గంటలకు సెట్‌లో ఉండాలంటే, నటీనటులు తెల్లవారుజామున 5 గంటలకే లేవాలి. మేకప్ పూర్తి చేసుకుని 7:30 కల్లా లొకేషన్‌కు చేరుకోవాలి" అని వివరించారు. షూటింగ్ పూర్తయ్యాక ఇంటికి చేరేసరికి చాలా ఆలస్యమవుతుందని, దీంతో విశ్రాంతికి సమయం సరిపోదని అన్నారు. "మనిషికి నిద్ర చాలా ముఖ్యం. కానీ మాకు 8 గంటల నిద్ర ఎక్కడుంది?" అని ఆమె ప్రశ్నించారు.అయితే, అవసరమైతే తాను ఎన్ని గంటల పాటైనా నటిస్తానని చెబుతూనే, నటీనటుల కంటే టెక్నీషియన్ల పరిస్థితి మరింత కష్టంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. "మా కంటే వాళ్లు ఎక్కువ సమయం సెట్‌లో ఉంటారు, వారికి కేవలం రెండు, మూడు గంటల నిద్రే దొరుకుతుంది" అని అన్నారు. తెలుగు, తమిళ పరిశ్రమల్లో 8 గంటల పని విధానం ఉందని, కానీ మలయాళం, హిందీ పరిశ్రమల్లో 12 గంటల కాల్షీట్ ఉంటుందని పేర్కొన్నారు.
మొత్తంమీద, కీర్తి సురేశ్ ఒకవైపు దీపిక వాదనలోని నిద్ర ప్రాముఖ్యతను సమర్థిస్తూనే, మరోవైపు నిర్మాతలకు ఇబ్బంది కలగకుండా తాను ఎక్కువ గంటలు పనిచేయడానికి సిద్ధమని చెప్పి తెలివిగా వ్యవహరించారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# 'ఇఫీ' ఫిల్మ్ ఫెస్టివల్ లో సందడి చేసిన 'కమిటీ కుర్రోళ్లు'




చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై మెరిసింది. గోవాలో జరుగుతున్న 56వ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) 2025లో ఈ సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది.ఈ ఏడాది ఆగస్టు 9న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం, తక్కువ బడ్జెట్‌తో రూపొంది అనూహ్య విజయాన్ని అందుకుంది. కొత్త నటీనటులు సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు ప్రధాన పాత్రలలో నటించారు. నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించగా, యదు వంశీ దర్శకత్వం వహించారు. అనుదీప్ దేవ్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది.
తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇప్పుడు 'ఇఫీ' వంటి ప్రతిష్ఠాత్మక వేదికపై ప్రదర్శితం కావడం పట్ల చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేసింది.




# పవన్ కల్యాణ్‌తో లోకేశ్ కనగరాజ్ ?

## .. టాలీవుడ్‌లో హాట్ టాపిక్!


దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్క్ సృష్టించుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు తెలుగులో ఓ స్ట్రెయిట్ సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో ఆయన ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారనే వార్త ఫిల్మ్‌నగర్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కన్నడలో పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించిన కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నట్లు సమాచారం.'ఖైదీ', 'విక్రమ్' వంటి చిత్రాలతో గ్యాంగ్‌స్టర్ డ్రామాలను కొత్తగా ఆవిష్కరించిన లోకేశ్, ప్రస్తుతం రజనీకాంత్‌తో 'కూలీ' సినిమా చేస్తున్నారు. దీని తర్వాత రజనీకాంత్-కమల్‌హాసన్ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం లోకేశ్ ఆ ప్రాజెక్ట్‌ను పక్కనపెట్టి, పవన్ కల్యాణ్‌తో సినిమా చేసేందుకే ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. ఈ సినిమాలో నటించేందుకు పవన్ కూడా సుముఖంగా ఉన్నారని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం పవన్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' ఏప్రిల్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా తర్వాత ఆయన మరో ప్రాజెక్ట్‌కు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో ఆయన తదుపరి చిత్రం లోకేశ్ దర్శకత్వంలోనే ఉంటుందన్న ఊహాగానాలకు బలం చేకూరుతోంది. అయితే, ఈ వార్తలపై స్పష్టత రావాలంటే నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ' ఛాంపియన్ ' భారీ అంచనాలు




హీరో శ్రీకాంత్ కుమారుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'గిరా గిరా' విడుదలైంది. మిక్కీ జే మేయర్ స్వరాలు, రామ్ మిరియాల గానం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ గ్రామీణ సాంగ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో రోషన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపిస్తుండగా, హీరోయిన్ అనస్వర రాజన్ 'తాళ్లపూడి చంద్రకళ'గా పరిచయమవుతోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి హీరోగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు మేక రోషన్ . 'పెళ్లిసందడి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు నటనలో మెరుగులు దిద్దుకుంటూ క్రమంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో కీలక అడుగుగా భావిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ' ఛాంపియన్ ' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోషన్ నటించడం ఆసక్తిగా మారింది. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఛాంపియన్' చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేపింది. పీరియాడిక్ వాతావరణం, గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమా యూత్ మరియు ఫ్యామిలీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. తాజాగా మూవీ టీమ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. 'గిర గిర గిరగింగిరా గిరే' అనే ఈ గ్రామీణ మట్టివాసనతో నిండిన పాట మట్టిలో పెరిగిన మనుషుల నైజం, వారి రోజువారీ జీవితాలను సహజంగా చూపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌కు స్వరాలు సమకూర్చగా, రామ్ మిరియాల తనదైన భిన్నమైన ఫోక్ స్టైల్‌తో పాటకు ప్రాణం పోశాడు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామీణ వాతావరణాన్ని అచ్చుగుద్దినట్టు ప్రతిబింబించింది.

# విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి



విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్థ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నిషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు.

# ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని



రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com